04-04-2024
గురువారం
హైదరాబాద్

సంపుటి 26, సంచిక: 287
పేజీలు: 8 | ఖమ్మం : 8+8
కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్: 8
వెల రూ. 5.00

Published from:
**Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar**

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

భర్తృహరి నీతి శతకము
రూ॥40/-
పేజీలు:48



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



## వయనాడ్ నుండి అన్నీ రాజా నామినేషన్

జనసందోహం మధ్య రోడ్ షో

పెద్ద ఎత్తున తరలివచ్చిన ఎల్‌డిఎఫ్ కార్యకర్తలు

నామినేషన్ వేసిన సిట్టింగ్ ఎంపి, కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ



**వయనాడ్ :** కేరళ రాష్ట్రం వయనాడ్ లోక్‌సభ స్థానం నుండి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు) ప్రధాన కార్యదర్శి అన్నీ రాజా బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆ స్థానం సిట్టింగ్ ఎంపి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీని ఆమె ఢీ కొంటున్నారు. కేరళలో అధికార వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) తరుపున అన్నీ రాజా బరిలో దిగుతున్నారు. బుధవారం నాడు నామినేషన్ దాఖలుకు ముందు ఆమె వయనాడ్‌లో భారీ రోడ్ షో నిర్వహించారు. దీనికి పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు తరువాయి 6లో

## సంగారెడ్డి జిల్లాలో ఘోర అగ్ని ప్రమాదం

ఎస్‌బి ఆర్గానిక్స్ పరిశ్రమలో పేలిన రియాక్టర్

పరిశ్రమ డైరెక్టర్ సహా ఆరుగురు దుర్మరణం

హత్నూర మండలం చందాపూర్‌లో ప్రమాదం...

జిల్లాలో విషాదఛాయలు

ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి / హత్నూర**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్‌లో శివారులో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక ఎస్‌బి ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగిన ప్రమాదంలో పరిశ్రమ డైరెక్టర్ రవితో పాటు మరో ఐదుగురు కార్మికులు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో మరో పది మందికి తీవ్ర గాయాలు కాగా వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ప్రమాదంలో తరువాయి 6లో







# ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ 'జనజాతర'

శాసనసభ ఎన్నికలకు కలిసొచ్చిన తుక్కుగూడలోనే భారీ బహిరంగసభ

లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే మేనిఫెస్టో విడుదల

6న సభకు తరలివస్తున్న ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక

ఆసక్తి రేపుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటనలు

**ప్రజాపక్షం/హైదరాబాద్**

దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే జంగ్ సైరన్ ఊదాలని కాంగ్రెస్ నిర్ణయించింది. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని పదేళ్ల ఎన్‌డిఎ నిరంకుశ, దుష్పరిపాలనకు చరమగీతం పాడాలనే కృత నిశ్చయంతో ఉంది. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డ మీద, అదీ శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నెల 6వ తేదీన తుక్కుగూడలో 'జనజాతర' పేరుతో నిర్వహించే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న 5 గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటించనుంది.

**పది లక్షల మందితో సభ :** తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జన జాతర బహిరంగ సభను కాంగ్రెస్ నిర్వహించనుంది. మైదానం పక్కనే వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం వంద రోజుల పాలనలోనే ప్రజాభీష్టాన్ని చూరగొంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పంపిణీని విజయవంతంగా అమలు చేస్తోంది. దాదాపు 30 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చింది. 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. మొదటి తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు తరువాయి 6లో

పోలీస్ వాహనాలలో డబ్బు తరలింపుపై

## ఎన్నికల కమిషన్ విచారణ చేపట్టాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్**



టిఆర్‌ఎస్ ప్రభుత్వ కాలంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విస్తుగొల్పే నిజాలు బయటకు రావడం పోలీసు అధికారుల దిగజారుడు విధానాలకు అద్దం పడుతున్నదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో జరగడం విచారకరమని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. పోలీసు ఉన్నతాధికారులతో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎంతపెద్దవారున్నా వారిని కఠిన శిక్షించాలని చాడ వెంకట్‌రెడ్డి కోరారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ కాలంలో ఏ శాఖను కదిలించినా అవినీతి కంపు బయట పడుతున్నదని విమర్శించారు. పదవీ కాలం పూర్తయిన ఉన్నతాధికారులను వారి పదవులను పొడిగించి విచ్చలవిడిగా డబ్బులు సంపాదించుకోవడానికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవకాశం కల్పించిందని తరువాయి 6లో



## రాజ్యసభకు మన్మోహన్‌సింగ్ వీడ్కోలు

33 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి సెలవు

**న్యూఢిల్లీ:** ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 33 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి తెరపడింది. రాజ్యసభ సభ్యుడిగా ఆయన పదవీకాలం బుధవారంతో ముగిసింది. 91 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయోభారంతో గత కొంతకాలంగా వీల్‌చైర్‌కే పరిమితమయ్యారు. కదల్లేని పరిస్థితుల్లోనూ కొన్ని ముఖ్యమైన బిల్లుల కోసం రాజ్యసభకు వచ్చి ఓటింగ్‌లో పాల్గొనడం ఆయన అంకిత భావానికి నిదర్శనం. ఇకపై ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటారు. మన్మోహన్ తొలిసారిగా 1991 అక్టోబర్‌లో అస్సాం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. తరువాత వరుసగా 1995, 2001, 2007, 2013లో తిరిగి ఎన్నికయ్యారు. అయితే మధ్యలో, 1999లో దక్షిణ ఢిల్లీ నుంచి లోక్ సభకు పోటీ చేసి తరువాయి 6లో

# ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకుంటాం

'ఇంటింటి గ్యారంటీ' ప్రారంభ కార్యక్రమంలో ఖర్గే

మోడీ గ్యారంటీలు ప్రజల్లోకి చేరలేదని వ్యాఖ్య



**న్యూఢిల్లీ:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటామని, ఈ విషయం అనేక సందర్భాల్లో నిరూపించుకున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. పార్టీ ప్రకటించిన 'ఘర్ ఘర్ గ్యారంటీ' (ఇంటింటి గ్యారంటీ) కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు గుప్పించారు. 'ఇది మోడీ గ్యారంటీ' అంటూ ఎంతగా ప్రచారం చేసినప్పటికీ, అది పూర్తిగా విఫలమైందని, ప్రజలకు చేరడం లేదని ఖర్గే వ్యాఖ్యానించారు. ఈశాన్య ఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఉస్మాన్‌పూర్, కైత్వాడా నుంచి ఈ కార్యక్రమాన్ని ఖర్గే ప్రారంభించారు. 1978లో కాంగ్రెస్ తొలిసారిగా 'హస్తం' గుర్తును ఈ ప్రాంతం నుంచే ఉపయోగించారు. అప్పుడు 'ఘర్‌ఘర్ గ్యారంటీ'ని కూడా కాంగ్రెస్ ఇక్కడి నుంచే మొదలుపెట్టడం విశేషం. ఈసారి ఎన్నికల్లో పార్టీ గుర్తు కింద 'హాత్ బద్లేగా హాలాత్' (పరిస్థితులను చేయి మారుస్తుంది) అనే ట్యాగ్‌లైన్ ఉండడం గమనార్హం. 'ఘర్ ఘర్ గ్యారంటీ' పథకం ప్రారంభం సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాలో మాట్లాడిన ఖర్గే పలు అంశాలను ప్రస్తావించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోడీ వాగ్దానం చేశారని, అయితే దానిని నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను చట్టబద్ధం చేయడం వంటి హామీలను కూడా బిజెపి నెరవేర్చలేదని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ గ్యారంటీలను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. గతంలో తాము హామీ ఇవ్వనప్పటికీ, గ్రామీణ ఉపాధి హామీ, సమాచార హక్కు, విద్యా హక్కు వంటి చట్టాలను తీసుకొచ్చామని ఖర్గే అన్నారు. కాంగ్రెస్ ఖాతాలను ఆదాయపన్ను (ఐటి) శాఖ స్తంభింప చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఇలాంటి చర్యల ద్వారా ప్రతిపక్ష పార్టీలను భయపెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని విమర్శించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుందని తరువాయి 6లో



## ఫోన్ ట్యాపింగ్‌తో నాకు సంబంధంలేదు

ఫోన్‌ట్యాపింగ్‌పై కాదు.. వాటర్ ట్యాప్‌లపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి : కె.తారకరామారావు

**ప్రజాపక్షం / హైదరాబాద్**

ఎలాంటి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకు సంబంధం లేదని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు అన్నారు. ఎవరో హీరోయిన్లను బెదిరించానని ఓ మంత్రి మాట్లాతున్నారని చెప్పారు. ఇలాగే ఆరోపణలు చేస్తే ఎవరినీ వదిలిపెట్టబోమని, తాటతీస్తానని అన్నారు. తనను అప్రతిష్టపాలు చేసేవారిపై లీగల్‌గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఎల్‌ఎలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, కె.పి.వివేకానందతో కలిసి బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. 2011 నుంచి జరిగిన ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు అన్ని బయటపెట్టాలన్నారు. అప్పుడు తెలంగాణ ఉద్యమంలో ఫోన్ ట్యాపింగ్ తరువాయి 6లో



## ట్యాపింగ్‌పై కేంద్రం ఎందుకు విచారణ జరపడం లేదు?

బిజెపికి మంత్రి శ్రీధర్‌బాబు సూటి ప్రశ్న

నా ఫోన్, మా డ్రైవర్ ఫోన్ కూడా ట్యాప్ : మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/హైదరాబాద్**

టెలిఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర ప్రభుత్వమే సూమోటోగా విచారణ చేపట్టవచ్చని, కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇండియన్ టెలికామ్ యాక్ట్ విధివిధానాల ప్రకారం , ఎవరైనా ఫోన్ ట్యాప్ చేస్తే, దానిపై విచారణ జరిపే పూర్తి అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నదని తెలిపారు. దాని ప్రకారం ఎందుకు చర్య తీసుకోవడం లేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని బిజెపిని సూటిగా ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు బిజెపి, బిఆర్‌ఎస్ కలిసి డ్రామా ఆడుతున్నాయని, బిఆర్‌ఎస్‌కు మరొక్కసారి సహకారం చేసే తరువాయి 6లో

మంత్రి కొండా సురేఖకు కెటిఆర్ లీగల్ నోటీసు 06

## తాగునీటి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం

ఉమ్మడి జిల్లాల వారీగా ఐఎఎస్ అధికారులకు బాధ్యత

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**ప్రజాపక్షం / హైదరాబాద్**

రాష్ట్రంలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు ప్రభుత్వం అప్రమత్తమైంది. వేసవి కాలంలో తాగునీటి పర్యవేక్షణ కోసం ఐఎఎస్‌లను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 33 జిల్లాలకు పది మంది ఐఎఎస్‌లను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది. వీరిలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు ప్రశాంత్ జీవన్ పాటిల్, కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాలకు కృష్ణ ఆదిత్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఆర్.వి.కర్ణన్, ఉమ్మడి నల్గొండ జిల్లాకు అనిత రామచంద్రన్‌ను నియమించింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎ.శరత్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు బి.విజయేంద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు శృతి ఓజా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు బి.గోపిని నియమించింది. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాకు భారతి హొలికేరీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కె.సురేంద్ర మోహన్‌ను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన జిల్లాల్లో వెంటనే పర్యటించాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్పష్టం చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ పేర్కొన్నారు. జులై చివరి వరకు ప్రత్యేక అధికారులు సెలవు పెట్టవద్దని ఉత్తర్వులు జారీ చేసింది.



## కడియం కావ్యకు మద్దతు ఇవ్వండి

సిపిఐని కోరిన కాంగ్రెస్ నేతలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కడియం శ్రీహరి

దేశంలో మోడీ నియంతృత్వాన్ని అడ్డుకుందామని విజ్ఞప్తి

**ప్రజాపక్షం/హనుమకొండ**

దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ నియంతృత్వ పాలనను కొనసాగించిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి విచ్చేసి ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సిపిఐ మద్దతు కోరుతూ సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులను కలిశారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్లలో దేశ ఆర్థిక తరువాయి 6లో

## 'వివిప్యాట్'పై వచ్చేవారం సుప్రీం విచారణ




**న్యూఢిల్లీ :** వివిప్యాట్ (ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్) స్లిప్స్ అన్నింటినీ లెక్కించే విషయంపై ఒక స్వచ్ఛంధ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం వచ్చేవారం విచారణ చేపడుతుంది. ఇవిఎంలలో నిక్షిప్తమై ఉన్న ఓట్లు అన్నీ తారు మారు అయ్యాయా? లేక ఓటరు మనోభీష్టానికి అనుగుణంగానే ఆ ఓట్లు సంబంధిత అభ్యర్థికే చేరిందా? అనే విషయాన్ని తనిఖీ చేసుకునే అంశం లోక్‌సభ ఎన్నికల సమయంలో ముఖ్యాంశంగా సుప్రీంకోర్టు ముందుకు వచ్చింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ బేలా ఎం.త్రివేదీలతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. ఎన్నికల సంస్కరణలకోసం పెద్ద పోరాటం చేస్తున్న స్వచ్ఛంధ సంస్థ 'అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్' (ఎడిఆర్) వివిపాట్‌లపై సుప్రీం కోర్టును ఆశ్రయించింది. గత ఏడాది జులై 17న సుప్రీంకోర్టు వివిపాట్‌ల తనిఖీలపై కేంద్ర ఎన్నికల సంఘం వివరణ కోరుతూ నోటీసు జారీ చేసింది. ఎడిఆర్ తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ హాజరై ప్రత్యేక ధర్మాసనం ఎదుట తన వాదనలు వినిపించారు. ఈ విషయాన్ని తక్షణం విచారణకు చేపట్టాలని కోరారు. కోర్టుకు దేశంలోని పరిస్థితులన్నీ తెలుసుననీ, అందువల్ల వచ్చే వారమే ఈ విషయంపై తక్షణం విచారణ జరుపుతామని సదరు న్యాయవాదికి తెలియజేసింది. వివిపాట్‌ల ద్వారా ఓటర్లు ప్రతిఒక్కరూ తమ ఓటును ఇవిఎంలో నిక్షిప్తం చేశాక తాము కోరుకున్న అభ్యర్థికే చేరిందా? లేదా? అని తనిఖీ చేసుకునే అవకాశం వివిపాట్‌ల ద్వారా ఉండాలని కోరుతూ ఎడిఆర్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఈనెల 19 నుండి దేశంలో 18వ లోక్‌సభకు ఏడు దశల్లో ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్న తరుణంలో తరువాయి 8లో

# ఏథెన్స్‌లో వేలాది పారిశ్రామిక కార్మికుల ర్యాలీ

**ఏథెన్స్ :** గ్రీస్‌లో అతిపెద్దదైన లార్కో పరిశ్రమకు చెందిన వేలాదిమంది కార్మికులు కుటుంబాలతో సహా ఆ దేశ రాజధాని ఏథెన్స్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రీస్‌లో ఉన్న అతిపెద్ద ప్రభుత్వరంగ పరిశ్రమ ఇదే. కార్మికుల కాంట్రాక్టులను పునరుద్ధరించేందదుకు పరిశ్రమ యాజమాన్యం తిరస్కరించంతో వేలాదిమంది కార్మికులలు కుటుంబాలతోసహా వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శన జరిపారు. ఈ పరిశ్రమ మూసివేసి అతిపెద్ద నేరానికి పాల్పడవద్దని గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వానికి హెచ్చరించింది. ఈ పరిశ్రమ చుట్టూ లక్షలాదిమంది జీవితాలు, వారి జీవనభృతి ఆధారపడి ఉందని గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ (కెకెఇ) నాయకుడు డి.కౌసంబాస్ పేర్కొన్నారు. కమ్యూనిస్టుపార్టీ రాజకీయస్థాయిలో ప్రభుత్వస్థాయిలో చాలాకాలంగా చేస్తున్న తీవ్ర ఒత్తిడి, కార్మికుల ఉద్యమ ఫలితంగా ఈ పరిశ్ర మ మూసివేత ఆలోచనలను ప్రభుత్వం వాయిదా వేస్తూ వస్తున్నది. గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆర్థికమంత్రిత్వశాఖతో చర్చలు జరుపుతున్నది. కార్మికులు తమ ఆందోళన కొనసాగించే ప్రక్రియలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయస్థాయిలో నికిల్, స్టెయిన్‌లెస్ స్టీల్ ధరలు పడిపోవడంతో సంక్షోభం తలెత్తిందనే పేరుతో ఈ కంపెనీని విక్రయించేందుకు సంస్థ ఒక ప్రణాళికను సి ద్ధం చేసింది. ఈ లార్కో ఇండస్ట్రీలో 55.19 శాతం వాటా ప్రభుత్వానిదే. ఎంతో గొప్ప చరిత్రగల ఈ లార్కో పరిశ్రమలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం ఒప్పం దం కింద 1,200 మంది శాశ్వత కార్మికులు, వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. యాభై ఏళ్ళకుపైగా గనుల నుండి ఫెర్రో నికిల్ తవ్వి తీసి ఈ పరిశ్రమ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కకు అత్యంత కీలకమైన స్టెయిన్‌లెస్ స్టీల్ ఉప ఉత్పత్తులను లార్కో ఇండస్ట్రీ సరఫరా చేస్తుంది. వరల్డ్ మార్కెట్ లో కీలకమైన ఈ ఉత్పత్తులకు ప్రధాన సరఫరాదారుగా లార్కో పరిశ్రమకే ఘన చరిత్ర ఉంది. ప్రపంచంలో ఈవిధంగా మేజర్ ఉత్పత్తులు చేస్తున్న ఐదు ప్రధాన పరిశ్రమలలో లార్కో ఇండస్ట్రీ ఒకటి. ఐతే అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రైవేటు ప్లేయర్లు ఎవరూ ముందుకు వచ్చి పరిశ్రమను స్వీకరించదానికి సిద్ధపడటంలేదంటూ అనేక సంవత్సరాలుగా కంపెనీ యాజమాన్యం ఒక ప్రహసనం నడిపిస్తూ ఉండటంతో కార్మికులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. తమ జీవనభృతి పోతుందనీ, కుటుంబాలు వీధిన పడతాయని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1,00,000 హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో ఈ పరిశ్రమ అధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని దుర్వినియోగం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శిస్తూ కార్మికులు ప్రభుత్వాన్ని, యాజమాన్య విధానాలను తీవ్రంగా వ్యతరేకిస్తున్నారు. ఈ పరిశ్రమ అధీనంలో మూడు గనులు, ప్రైవేటు పోర్టులు, పరిశ్రమ యంత్రాలు, కార్మికుల నివాసిత ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. లార్కో పరిశ్రమను దుర్వినియోగం చేసే చర్యలకు వ్యతిరేకంగా గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ (కెకెఇ) గ్రీస్, యూరోపియన్ యూనియన్ పార్లమెంటులలో ప్రస్తావిస్తూ చాలా కాలంగా పెద్ద పోరాటం చేస్తున్నది.





## అంతర్జాతీయం

## పార్లమెంటరీ వ్యవస్థను పటిష్టం చేయాలి

### టర్కీ కమ్యూనిస్టుపార్టీ డిమాండ్



**అంకారా :** టర్కీలో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం ఏకవ్యక్తి పరిపాలనకు తెర దించాలని టర్కీ కమ్యూనిస్టుపార్టీ (టికెపి) డిమాండ్ చేసింది. ప్రజలు అన్ని రకాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే అన్ని పార్టీల సమభాగస్వామ్యంతో పార్లమెంటరీ వ్యవస్థను పటిష్టం చేయాలని టికెపి డిమాండ్ చేసింది. తాజా ఎన్నికల అనంతర పరిస్థితులను టర్కీ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సోమవారంనాడు జరిగిన సమావేశంలో సమీక్షించింది. దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ చర్యలను తీవ్రంగా ఖండించింది. భూకంప పరిస్థితుల కారణంగా దేశంలో పరిస్థితులకు అనుగుణంగా ప్రతిపక్షాలన్నీ మద్దతు ఇస్తూ వచ్చాయని పేర్కొంటూ అధ్యక్షుడు రెసిప్ తయ్యప్ ఎర్డొగాన్ ఏకపక్ష వ్యక్తి ఆధారిత పరిపాలనను టికెపి కేంద్ర కమిటీ సమావేశం తీవ్రంగా ఖండించింది. దేశంలో ప్రజలు ధరల పెరుగుదల సమస్యతో కునారిల్లిపోతున్నారని, జీవనభృతి అడుగంటిందనీ, పేర్కొంది. ఎర్డొగాన్‌కు చెందిన అధికార జస్టిస్ అండ్ డవలప్‌మెంట్ పార్టీ (ఎకెపి)ని అక్కడక్కడ జరిగిన స్థానిక ఎన్నికల్లో కూడా ప్రజలు అనివార్యమైన పరిస్థితుల్లో ఆమోదించడంతో మరికొద్దికాలం అధికారపార్టీ నిర్లక్ష్యవైఖరిని భరించకతప్పని పరిస్థితి వచ్చిందని టికెపి విమర్శించింది. దేశంలో ధరలు పెరిగిపోవడంతో ప్రజలు ప్రజలు తీవ్ర ఆందోళనతో ఉన్నారనీ, వారి తక్షణ సమస్యలు పరిష్కరించాలని సమావేశం కోరింది. ఆర్థిక, విదేశీ విధానాలలో అమెరికా అనులతను, వారి ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించే తీరును సమావేశం తీవ్రంగా వ్యతిరేకించింది.

# తైవాన్‌లో భూకంపం

### ఏడుగురు మృతి

**తైపే :** తైవాన్‌లో బుధవారం భారీ భూకంపం సంభవించింది. ఏడుగురు మరణించారు. 736 మంది గాయపడ్డారని ప్రభుత్వం తొలి ప్రకటనలోపేర్కొంది. ఉదయం ఎనిమిది గంటలకు సాధారణ పౌర జీవితం ప్రారంభం అవుతున్న సమయంలో ఈ భూకంపం సంభవించింది. గడచిన పాతికేళ్ళలో ఎన్నడూలేనంత తీవ్రస్థాయిలో 7.2 తీవ్రతతో రిచ్‌టర్ స్కేలుపై భూకంపం నమోదైనట్లు అమెరికా భూగర్భ సర్వే విభాగం తెలియజేసింది. ఈ భూకంపంతో తైవాన్ దీవి తల్లడిల్లిపోయింది. దేశ రాజధాని తైపేలో పురాతన భవనాలన్నీ కుప్పకూలాయి. హుయాలియన్ కౌంటీలో ఉన్న ఐదు అంతస్తుల భవనం భూకంపం దాటికి 45 డిగ్రీల కోణంలో పక్కకు ఒరిగిపోయింది. ఈ భవనంలో మొదటి అంతస్తు కుప్పకూలిపోయింది. భూకంపం తర్వాత కూడా అనేకసార్లు ప్రకంపనలు కొనసాగాయి. ఈ ప్రకంపనలవల్ల 24 కొండచరియలు విరిగిపడ్డాయి. 35 రహదారులు ధ్వంసమయ్యాయి. వంతెనలు, సొరంగాలు ధ్వంసమయ్యాయి. జాతీయ శాసనసభ, రెండో ప్రపంచయుద్ధంనాటి భవంతి బాగా దెబ్బతిన్నాయి.



ప్రజాపక్షం
గురువారం, ఏప్రిల్ 04

## రసవత్తరం 'తెలుగు' ఎన్నికల క్షేత్రం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికలు వేటికవే ప్రత్యేకత సంతరించుకున్నాయి. గత డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు ముగించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలకు, ఆంధ్రప్రదేశ్‌లో 175 స్థానాలు కలిగిన అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు మే 13న ఒకేరోజు జరుగుతాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి (టిఆర్‌ఎస్) ఫిరాయింపుల బారినపడుతూ క్లిష్టమైన పరిస్థితిలో ఉంది. కాగా భారతీయ జనతాపార్టీ అన్ని స్థానాలకు పోటీచేస్తూ గెలుపుపై అత్యాశలకు పోతున్నది. గత పర్యాయం గెలుపొందిన 4 స్థానాల సంఖ్యను నిలుపుకుంటే అదే గొప్ప. పాలక కాంగ్రెస్ ఆశలు హెచ్చుగా ఉన్నా రెండంకెల స్థాయిలో విజయాలు ఖాయమనవచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లో వెనుకబడిన ఉత్తర తెలంగాణ, జంటనగరాలు, రంగారెడ్డి జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెట్టి సామాజికంగా, ఆర్థికంగా, వ్యక్తిప్రాభవం రీత్యా బలమైన అభ్యర్థులను ప్రత్యర్థి పార్టీలనుంచి ఆకర్షించే వ్యూహాల్లో నిమగ్నమై ఉంది. అందువల్ల ఈ త్రిపక్ష పోటీల్లో ఫలితం మూడుపార్టీలకూ ప్రతిష్టాత్మకమే. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠహేతువు. పాలక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి)కి, ప్రతిపక్ష తెలుగుదేశం నాయకత్వంలో ఏర్పడిన త్రిపక్ష (టిడిపి, జనసేన, బిజెపి) కూటమికీ జీవన్మరణ సమస్య. ఈ ఎన్నికల్లో అధికారం నిలబెట్టుకోగలిగితే కనీసం మరో 20 సంవత్సరాలపాటు తనకు తిరుగులేదనేది జగన్‌మోహన్‌రెడ్డి ఊహ. ఎందుకంటే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు వయోభారం రీత్యా ఇవే ఆఖరు క్రియాశీల ఎన్నికలు. ఆయన తదుపరి నాయకత్వం బాబు అంతటి పట్టుదలతో, వ్యూహాలతో పార్టీని నిలబెట్టలేకపోవచ్చు – ఏదో అద్భుతం జరిగితే తప్ప. జగన్‌రెడ్డి అధ్వాన్నపు పరిపాలనను ఎండగట్టటంపైనే ప్రతిపక్షం ప్రధానంగా కేంద్రీకరిస్తోంది. కాగా జగన్‌రెడ్డి 50నెలలకాలంలో 220 సార్లు మీటనొక్కి 'నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బిసీలు, నా మైనారిటీల' బ్యాం కు ఖాతాల్లోకి వివిధ పథకాలకింద నేరుగా బదిలీ చేసిన రూ.2లక్షల 76వేల కోట్లు తనను గట్టెక్కిస్తాయన్న గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇక 'అవ్వాతాతలకు' ఇచ్చే పించన్‌లు వగైరావగైరా దాదాపు రెండు డజన్‌ల పథకాల కింద డబ్బు బదిలీ అదనం. నిర్మాణాత్మకంగా చెప్పుకోదగ్గ ప్రాజెక్టులేవీ పూర్తిచేయలేకపోయినా, పారిశ్రామికవేత్తలను ఆకర్షించలేకపోయినా, ఇసుక, మద్యం, మైనింగ్ తదితర మాఫియా ఇష్టారాజ్యం చేస్తున్నా – నేరుగా డబ్బు బదిలీ పథకాలే అభివృద్ధిమార్గంగా భావించారాయన. చంద్రబాబు సహా వివిధ స్థాయిల్లోని టిడిపి నాయకులపై కేసులు, అరెస్టులు, వేధింపులు నిత్యకృత్యం. ప్రజాస్వామ్యాన్ని, రాష్ట్ర భవిష్యత్‌ని కాపాడుకునే పేరుతో టిడిపి, సినీనటుడు పవన్ కల్యాణ్ జనసేన ముందుగా పొత్తులోకి వచ్చాయి. రాష్ట్రానికి 'దుష్టశక్తి' పీడ విరగడ కావాలంటే జగన్ వ్యతిరేక ఓటు చీలనివ్వబోనని శపథం చేసిన పికె చివరకు బిజెపి అధినాయకత్వాన్ని ఒప్పించి ఈ పొత్తులోకి తీసుకువచ్చారు. తండ్రిని అడ్డంపెట్టుకుని రూ.40వేలకోట్లకుపైగా 'క్విడ్ ప్రోకో' పద్ధతిలో అక్రమంగా ఆర్జించినట్లు జగన్‌మోహన్‌రెడ్డిపై సిబిఐ ఛార్జిషీట్లు దాఖలు చేసిన కేసుల్లో 20మాసాలకు పైబడి ఆయన బెయిలుపై ఉన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని బలపరచటంవల్లనే కేసులు విచారణ ముందుకు సాగలేదన్నది జనాభిప్రాయం. టిడిపి కూటమిలో బిజెపి చేరటమే జగన్‌కు తొలి షాక్. ఈ ఎన్నికల్లో జగన్‌పార్టీ ఓడితే కేసుల విచారణ వేగవంతమై జగన్ జైలుకు పోతాడన్నది ప్రతిపక్షం ఆశాభావం. ఈ రణంలో విజేత–పరాజితులమధ్య ఓటు తేడా స్వల్పంగానే ఉంటుందని అంచనా. అందుకే పాలక, ప్రతిపక్ష కూటమి రెండింటికీ ఇది జీవన్మరణ పోరాటం. జగన్ సోదరి షర్మిలారెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించటం, అన్న పాలనపై దుమ్మెత్తిపోయటం కాంగ్రెస్‌ను బతికించేందుకు ఆలస్యంగా ప్రారంభమైన ప్రయ త్నం. కాంగ్రెస్, వామపక్షాల మధ్య సయోధ్య కుదరవచ్చు. అన్నిటికీ మించి ఐదేళ్ల క్రితం హత్యకు గురైన బాబాయి వివేకానందరెడ్డి ఆకాంక్ష నెరవేర్చేందుకు షర్మిల కడప నుంచే లోక్‌సభకు పోటీ చేయటం జగన్‌రెడ్డికి పెద్ద చికాకు. రాజకీయాలపై ఈ కుటుంబ కలహం ప్రభావం వేచిచూడదగింది.

# ప.బెంగాల్‌లో త్రిముఖ పోటీల అనివార్యత

## వామపక్ష అభ్యర్థుల్లో యువత, కొత్త ముఖాలు

పశ్చిమ బెంగాల్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో సాధారణంగా ఇండియా కూటమి, బిజెపి మధ్య ముఖాముఖి పోటీలు జరగాలి. జాతీయస్థాయిలో తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములైనందున ఈ పక్షాలు రాష్ట్రస్థాయిలో ఒకే కూటమిగా తలపడాలి. కాని అది సాధ్యం కాదని ముందునుంచీ తెలుసు. పాలక తృణమూల్ కాంగ్రెస్ అరాచక, దౌర్జన్య పాలనలో వామపక్షాలు, కాంగ్రెస్ కూడా బాధితులు కావటం, అవి ప్రతిపక్షంగా ప్రతిఘటిస్తున్నందున తృణమూల్‌తో సఖ్యతకు ప్రాతిపదికలేదు. కాంగ్రెస్, తృణమూల్ మధ్య చర్చలు జరిగినా ఫలప్రదం కాలేదు. కాంగ్రెస్‌కు ఐదు సీట్లివ్వటానికి మమతాబెనర్జీ అంగీకరించినట్లు తొలుత వార్తలొచ్చినా, తర్వాత ఏమైందోకాని మొత్తం 42సీట్లకు ఆమె తమ అభ్యర్థులను ప్రకటించారు. ఆమె తొలి నుండి ఒక వాదన వినిపిస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ 200 స్థానాల్లో బిజెపితో తలపడాలని, ఏ రాష్ట్రంలో ఏ ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే దానికి నాయకత్వం ఇచ్చి సీట్ల పంపిణీ బాధ్యతను ఆ పార్టీకి అప్పగించాలన్నది ఆ వాదన. పరిస్థితులు రాష్ట్రం రాష్ట్రానికీ భిన్నంగా ఉంటాయి. అందువల్ల అన్ని రాష్ట్రాల్లో ఇండియా కూటమి భాగస్వాములు సీట్ల సర్దుబాటుతో ఐక్యంగా పోటీచేయటం సాధ్యం కాదు. బెంగాల్‌నే ఉదాహరణగా తీసుకుందాం. వామపక్షాలను క్రూరంగా అణచివేసే తృణమూల్ కాంగ్రెస్ దౌర్జన్యాలను భరించలేక వామపక్ష ఓటర్లలో అత్యధికులు బిజెపి ఆశ్రయం పొందారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐక్యపోటీ పేరుతో తృణమూల్, వామపక్ష కూటమి ఏకమై పరిమిత స్థానాల్లో పోటీచేస్తే మిగతా నియోజకవర్గాల్లో వామపక్ష ఓటర్లు తృణమూల్ మీదున్న ఆగ్రహంతో బిజెపికి ఓటు చేస్తారు. దీనివల్ల బిజెపి లాభపడుతుంది. కాంగ్రెస్ పరిస్థితీ అదే. వామపక్షం, కాంగ్రెస్ అవగాహనతో పోటీచేస్తే తృణమూల్ వ్యతిరేక ఓటును కొంతమేర సొంతం చేసుకోగలుగుతాయి. రాష్ట్రాల్లో పోటీలు ఎలా జరిగినా గెలిచిన భాగస్వాములందరూ జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వాములవుతారన్నది విస్తృతాభిప్రాయం. కమ్యూనిస్టుపార్టీలు ఈ విషయం మొదటినుండీ చెబుతున్నాయి. 2004లో లాగా ఎన్నికల ఫలితాల అనంతరమే కార్యక్రమం ప్రాతిపదికపై జాతీయస్థాయి కూటమి రూపకల్పన ఆచరణాత్మకం అవుతుంది.

ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో కాంగ్రెస్‌తో (4+3) ఒప్పందానికి వచ్చింది, కాని పంజాబ్‌లో ఒంటరి ప్రయాణం అంటోంది. కాంగ్రెస్ వైఖరీ అదే. ఎందుకంటే క్షేత్రస్థాయిలో ఆ రెండు పార్టీల శ్రేణులు ప్రత్యర్థులు. యుపి, బిహార్‌లలో కాంగ్రెస్ బలహీనమైన శక్తి. ప్రాంతీయ పార్టీలు వరుసగా సమాజ్‌వాదిపార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ బలమైన పార్టీలు. ఈ రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి భాగస్వాముల మధ్య ఒప్పందాలు జరిగాయి. బిహార్‌లో మహాగట్బంధన్‌లో ఉన్న వామపక్షాలకు కూడా సీట్లు దక్కాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో బిజెపి, కాంగ్రెస్‌లే ప్రత్యర్థులు. వేరే పార్టీల బలంగా లేవు. కేరళలో వామపక్షాల నాయకత్వంలోని పాలక ఎల్‌డిఎఫ్, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్ దీర్ఘ కాలంగా ప్రత్యర్థులు. రెండు కూటములు ఇండియా కూటమిలో భాగస్వాములు. ఈ వైరుధ్యాలను చూపి బిజెపి ఇండియా కూటమిని హేళన చేస్తున్నది. కాని ప్రతిపక్షాల పరస్పర పోటీల వెనుక సత్యదూరమని ఆయనకూ తెలుసు. ఇటువంటి రాష్ట్రాలు అధికంగా ఉన్నాయి. అందువల్ల బిజెపి నాయకులు పైకి ఎంత గాంభీర్యం, ధీమా ప్రదర్శిస్తున్నా మ్యాజిక్‌ఫిగర్ (272) చేరుకోవటంపై లోలోపల భయసందేహాలు లేకపోలేదు.

### బెంగాల్ ముఖచిత్రం

కోల్‌కత ఉత్తరం లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ప్రదీప్ భట్టాచార్య బేలాఘట ప్రాంతం లో ఎన్నికల ప్రచారం ప్రారంభించగా, ఎమ్మెల్యే నౌషద్ సిద్ధికి డైమండ్ హార్బర్ నుంచి తృణమూల్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీపై పోటీ చేయాలన్న ఆసక్తితో ఉన్నారు. కాగా ఈ ఫ్రంట్‌కు కాంగ్రెస్ దూరం.

సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ సలీం ముర్షీదాబాద్ నుండి పోటీచేస్తున్నారు. సిపిఐ(ఎం) ప్రకటించిన 17మంది అభ్యర్థుల్లో 12 మంది యువకులు, కొత్త ముఖాలు కావటం విశేషం. పార్టీ అభ్యర్థుల్లో ఇద్దరు యువ లాయర్లున్నారు. వారు– తమ్లుక్ నుంచి శయన్ బెనర్జీ



దీప్సితా ధర్, శ్రీరాంపూర్ | శ్రీజన్ భట్టాచార్య, జాదవ్‌పూర్ | సైరా షా హలీం, కోల్‌కత దక్షిణం | శయన్ బెనర్జీ, తమ్లుక్

(31సం.), హౌరా నుంచి సవ్యసాచి చటర్జీ (39సం.). చటర్జీ, కలకత్తా హైకోర్టులో జడ్జి పదవికి రాజీనామా చేసి బిజెపి అభ్యర్థిగా పోటీచేస్తున్న అభిజిత్ గంగోపాధ్యాయతో తలపడుతున్నారు. జెఎన్‌యు స్కాలర్, ఎస్‌ఎఫ్‌ఐ జాయింట్ సెక్రటరీ దీప్సితా ధర్‌ను పార్టీ శ్రీరాంపూర్ నుంచి మూడు పర్యాయాలు టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీపై పోటీకి దించింది. బెంగాల్‌లో ఎస్‌ఎఫ్‌ఐ మాజీ కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్యను ప్రతిష్టాత్మకమైన జాదవ్‌పూర్ నియోజకవర్గంలో అభ్యర్థిగా ప్రకటించింది. సైరా షా హలీం కోల్‌కత దక్షిణం నుండి పోటీచేస్తున్నారు. ఆమె లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వ కాలంలో దాదాపు 30సంవత్సరాలు శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన సిపిఎం నాయకుడు హసిం అబ్దుల్ హలీం కోడలు. హిందీ సినీనటుడు నసీరుద్దీన్ షా మేనకోడలు కూడా.

యువతను రాజకీయాలవైపు ఆకర్షించే నిమిత్తం యువతీయువకులను, రాజకీయాలకు కొత్తవారిని పోటీ చేయిస్తున్నట్లు సిపిఐ(ఎం) చెప్పింది. విద్యావంతులైన యువత ముందుకు రాకపోతే మొత్తం రాజకీయ శూన్యాన్ని రౌడీలు ఆక్రమిస్తారని అన్నారు.

నున్న వ్యూహం దానికి తెలుసు. 400సీట్లు గెలవాలన్న లక్ష్యసాధనకై ఎన్‌డిఎ పూర్వభాగస్వాముల్ని తిరిగి రాబట్టుకునేందుకు అది చేసిన ప్రయత్నాలు బహుపాక్షికంగానే ఫలప్రదమైనాయి. నితీశ్‌కుమార్ జెడియు, తెలుగుదేశం మాత్రమే తిరిగి ఎన్‌డిఎలోకి రాగా పంజాబ్ అకాలీదళ్, ఒడిసా బిజూ జనతాదళ్‌తో చర్చలు ఫలించలేదు. కారణాలు స్థానికం. ఉత్తరాది రాష్ట్రాల్లో గత ఎన్నికల్లోనే గరిష్ట స్థాయిలో గెలుచుకున్న సీట్లను అయోధ్య రాముని కటాక్షంతో నిలుపుకోగలమని బిజెపి ఆశిస్తున్నది. ప్రతిపక్షాల ఐక్యతవల్ల కొన్ని తూట్లు పడవచ్చునన్న భావనతో ఆ నష్టాన్ని దక్షిణాదిరాష్ట్రాల్లో పూడ్చుకోవాలని తీవ్రప్రయత్నాలు చేస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ హెచ్చుగా పర్యటిస్తున్నారు. అవినీతిపరులకు సైతం కాషాయ తీర్థం పోస్తూ పునీతులను చేస్తున్నారు. అయితే బిజెపి పాలిత రాష్ట్రాల్లో – ఎదురులేదనుకునే గుజరాత్‌లో సైతం అభ్యర్థుల ఎంపిక పట్ల తిరుగుబాట్లు, హర్యానాలో అరడజనుమంది కాంగ్రెస్ గోత్రీకులను అరువుతెచ్చుకోవటం ఆ పార్టీలో ప్రవేశించిన బలహీనతలకు నిదర్శనాలు. తెలంగాణలో రెండంకెల సీట్లు బిజెపి గెలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రకటించటం జనాలకు ఉబుసుపోక కబుర్లకు మేత తప్ప అది వామపక్ష సంఘటన అధ్యక్షుడు బిమన్ బోస్ అందులో పాల్గొన్నారు. తృణమూల్ కాంగ్రెస్, బిజెపిలకు వ్యతిరేకంగా లెఫ్ట్ ఫ్రంట్ – కాంగ్రెస్ మూడవ ప్రత్యామ్నాయంగా ఐక్యంగా పోటీచేస్తున్నట్లు ఆయన చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో ఇలాంటి ఐక్య ప్రచారాన్ని మేము కోరుకుంటున్నాం. బిజెపి, తృణమూల్‌లను వ్యతిరేకించే వారంతా ఐక్యం కావాలన్నారు.

సిపిఐ(ఎం) నాయకత్వంలోని వామపక్ష సంఘటన 23 లోక్‌సభ స్థానాలకు, కాంగ్రెస్ 7 స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించాయి. మొత్తం 42 సీట్లలో మరో 12 సీట్లకు ఇరుపక్షాల్లో ఏదీ ఇంకనూ అభ్యర్థుల్ని ప్రకటించాల్సి ఉంది. కూచ్‌బిహార్, పురూలియా సీట్లపై భాగస్వాముల మధ్య విభేదాలు తలెత్తాయి. లెఫ్ట్‌ఫ్రంట్ భాగస్వామి ఫార్వర్డ్ బ్లాక్, కాంగ్రెస్ రెండు కూచ్‌బిహార్ సీటుకు అభ్యర్థుల్ని ప్రకటించాయి. పురూలియాకు కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించగా, ఫార్వర్డ్ బ్లాక్ కూడా ఆ సీటు కోరుతున్నది. ''మేము విభేదాలు పరిష్కరించుకుంటాం. 7దశల పోలింగ్ మాకు వ్యవధి ఇస్తున్నదని'' అన్నారు బిమన్ బోస్. కాగా తమతో సఖ్యతతో ఉన్న ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్‌కు కూడా లెఫ్ట్‌ఫ్రంట్ సీట్లు కేటాయించాల్సి ఉంది. ఐఎస్‌ఎఫ్

– పరిశీలకుడు

## సముద్ర జలాలపై పెరుగుతున్న మానవ కార్యకలాపాలు!

ఏప్రిల్ 05
'భారత జాతీయ సముద్ర దినం

భూతలంపై 70 శాతం జలావరణమే. జల వనరుల్లో దాదాపు 97 శాతం సాగర జలమే. సముద్రాలు సకల జీవరాసులకు నెలవు. భూగ్రహం మీద వెలసిన మహాద్భుతం మహాసముద్ర సృష్టి మాత్రమే. జీవవైవిధ్యాలకు ఆదరువు, పర్యావరణ పరిరక్షణకు హితవరిగా సముద్రాలు విశ్వమానవాళికి ఎనలేని సేవలను అందిస్తున్నది. సముద్రుడిని దైవంగా పూజించడం, తన సంతానంగా లక్ష్మి, చందమామలను భావించడం మన సంప్రదాయంలో ఉన్నది. సముద్రాలు సకల జీవరాశుల ఉనికికి, మనుగడకు ప్రత్యక్ష, పరోక్ష సంబంధాన్ని కలిగి ఉన్నాయి. సముద్రాల పరిశుద్ధ్య జల ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన కనీస బాధ్యత మనందరి మీద ఉన్నది. అనాదిగా సముద్రాలు వ్యాపార విస్తరణలు, ప్రయాణాలు, వస్తు రవాణాలు, వర్ష దాతలు, సముద్ర జీవ సంపదలకు నెలవులుగా వినియోగించబడుతున్నాయి. సముద్ర జలాల ప్రాధాన్యత అవగాహన, భారత నావీలోని నావికుల సేవలను ప్రస్తుతించడం, దేశసేవలో ప్రాణాలర్పించిన నావికుల కు టుంబాలను ఆదుకోవడం/నివాళులు అర్పించడం, మర్చంట్ నావీ ఫ్లాగ్ డే నిర్వహించడం, సదస్సులు/రక్తదాన శిబిరాలు/వైద్య శిబిరాల ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఏటా 05 ఏప్రిల్ రోజున 'భారత జాతీయ సముద్ర దినం (నేషనల్ మారిటైమ్ డే ఆఫ్ ఇండియా)' పాటించుట 1964 నుంచి జరుగుతున్నది. మార్చి 29 నుంచి ఏప్రిల్ 05 వరకు జాతీయ సముద్ర వారోత్సవాలు లేదా నేషనల్ మారిటైమ్ వీక్ కూడా నిర్వహించడం పరిపాటిగా మారింది. ఈ వేడుకలను విశాఖపట్నం, చెన్నై, కలకత్తా, ముంబాయ్ లాంటి మహానగరాల నావీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహిస్తారు. గత దశాబ్దకాలంలో నావికుల సంఖ్య 140 శాతం వరకు పెరగడం గమనించారు. సముద్ర ఉపరితలం మీదుగా చొరబాట్లు, స్మగ్లింగ్ కార్యకలాపాలు, నావికాదళ పహారాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి

### కాలుష్య కేంద్రాలుగా సముద్ర జలాలు

సముద్ర జలాలు మానవ ప్రగతి రథ గమనాలకు కందెనలుగా పని చేస్తున్నాయి. ఇలాంటి సముద్ర జలాలను, సముద్ర జీవులను, సముద్ర కాలుష్యాలను కట్టడి చేసుకుంటూ కాపాడుకోవడం మన కనీస కర్తవ్యం. ఆధునిక మానవుడి అనాలోచిత, స్వార్థపూరిత కార్యాలతో సముద్రాలు కాలుష్య కేంద్రాలుగా మారుతూ, సముద్ర జీవులను, మానవజాతి ఉనికిని అతి ప్రమాదకర స్థితిలోకి నెట్టుతున్నాయి. సాగర కాలుష్యాల్లో రసాయన, కాంతి, శబ్ద, ప్లాస్టిక్ కాలుష్య రకాలు ఉన్నాయి. సముద్ర కాలుష్యానికి కారణంగా ప్లాస్టిక్, చెత్తాచెదారం, మురికినీరు, సముద్ర తవ్వకాలు, చమురు లీకేజీలు, వ్యవసాయ రంగంలోని పురుగుమందుల వ్యర్థా లు, విషతుల్య రసాయనాలు, గాలి కాలుష్య ఫలిత ఆ మ్లత్వం, సముద్ర రవాణ వ్యవస్థలు లాంటివి అతి ము ఖ్యమైనవి. సముద్ర కాలుష్యంతో జలాల్లో ఆక్సీజన్ గా ఢత తగ్గడం, సముద్ర జీవులు ప్రభావితం కావడం, ప గడపు దిబ్బలు విచ్ఛిన్నం కావడం, మానవ ఆరోగ్య దె బ్బతినడం, ఆహార చక్రం కలుషితం కావడం, సము ద్ర జీవుల పునరుత్పత్తి విఫలం కావడం లాంటి అవాంఛనీయ ప్రమాదకర మార్పులు ఏర్పడుతాయి. సాగర కాలుష్యానికి ప్రధాన కారణంగా ప్రమాదకర ప్లాస్టిక్ అని గుర్తించబడింది. మానవులు వాడి వదిలేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు నేల కాలుష్యానికే కాకుండా సముద్ర జలాలకు చేరి సముద్ర జల కాలుష్యానికి కారణం అవుతున్నది. జీవ విచ్ఛిన్నం కావడానికి వందల సంవత్సరాలు తీసుకునే ప్లాస్టిక్స్ వల్ల సముద్ర జీవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## మందుపాతరల విధ్వంసాలతో అట్టుడుకుతున్న 61 దేశాలు!

నేడు అంతర్జాతీయ మందుపాతరల అవగాహన దినం

దేశ సరిహద్దుల్లో శత్రు సైన్యం, చొరబాటు దారు లు, ఉగ్రవాదుల చొరబాట్లను నిరోధించడానికి రక్షణశాఖ వినియోగించే విచక్షణారహిత, ప్రమాదకర, ప్రాణాంతక ఆయుధాలుగా మందుపాతరలకు పేరుంది. మందుపాతరల విధ్వంసానికి శత్రువులు మాత్రమే కాకుండా సామాన్య అమాయక ప్రజలు, సైనికులు కూడా ప్రాణాలు కోల్పోవడం, గాయపడడం, జీవనోపాధులను కోల్పోవడం అనాదిగా జరుగుతున్నది. గత రెండు దశాబ్దాలుగా యుఎన్ మైన్స్ ఆక్షన్ సర్వీసెస్ విభాగం సామాన్య ప్రజలకు, పీస్‌కీపర్స్, హెల్పర్స్, గాయపడిన అభాగ్యులకు అవగాహనతో పాటు సహాయాన్ని అందజేస్తున్నది. మందుపాతరల భయంకర విధ్వంసాల పట్ల ప్రజలకు అవగాహ న కల్పించడంతో పాటు గాయపడిన లేదా చనిపోయిన కుటుంబాలకు చేయూతను ఇవ్వడాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో 2005లో ఐరాస సర్వసభ్య సమావేశం తీర్మానించి ప్రతి ఏట ఏప్రిల్ 04న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మందుపాతరల అవగాహన దినం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ మైన్ అవేర్‌నెస్‌ను పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది అంతర్జాతీయ మందుపాతరల అవగాహన దినం2024 నినాదంగా ప్రొటెక్టింగ్ లైవ్స్, బిల్డింగ్ పీస్ అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. యుద్ధ సమయాల్లో పాతిన మందుపాతరల వల్ల అక్కడి ప్రజలు కాలు మోపలేక, జీవనోపాధి సాగించలేక నరకయాతన పడుతున్నారు. ముఖ్యంగా దేశ సరిహద్దులు, ప్రచ్ఛన్న యుద్ధ సమయాల్లో ఆయా దేశాల సై నికులు శత్రుమూకలను మట్టుపెట్టడానికి మందుపాతరలు అమర్చడం దశాబ్దాలుగా కొనసాగుతున్నది. అవసరం లేని మందుపాతరలను తొలగించడం, గాయపడిన/ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు చే యూత ఇవ్వడం, సామాన్య పౌరసమాజానికి మందుపాతరల పట్ల అవగాహన కల్పించడం లాంటి చర్యలు చేపట్టడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 61 దేశాలు మందుపాతరలను వినియోగిస్తూ ఆయా ప్రదేశాల ప్రజల జీవితాలను, జీవనోపాధులను ప్రభావితం చేస్తున్నారు. 2016లో మందుపాతరలు పేలిన ఘటనల్లో 8,600 మంది ప్రాణాలు కోల్పోవడం, వేలమంది గాయపడడం నమోదు అయ్యింది. మందుపాతరలు అత్యధికంగా వినియోగించే దేశాల జాబితా లో ఈజిప్ట్, అఫ్ఘానిస్థాన్, సిరియా, అంగోల, కాంబోడియా, ఇరాక్, సోమాలియా, బోస్నియా, ఇథియోపియా, లిబియా, మొజాంబిక్, సూడాన్, ఇజ్రాయిల్, మయన్మార్, రష్యా, బ్రెజిల్, ఉక్రెయిన్, కొలంబియా, కాంగో, యూకె, దక్షిణ ఆఫ్రికా, అమెరికాలు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయ భూముల రక్షణ, ఆవాసాల శాంతి, అభివృద్ధి బాటన నడవడం, ప్రాణాలు కోల్పోయిన/గాయపడిన కుటుంబాలకు చే యూత ఇవ్వడం, ప్రజలను రక్షించుకోవడం లాంటి చర్యలను తీసుకుంటూ మందుపాతరల విధ్వంసాన్ని పరిమితం చేద్దాం, ప్రజల ప్రాణాలను కాపాడుకుందాం.

మధుపాళీ, 9949700037



## డిగ్రీ విద్యార్థుల సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువు పొడిగించాలి

### ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాల విద్యార్థుల సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువును పొడిగించాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ కోరారు. పెంచిన డిగ్రీ విద్యార్థుల పరీక్ష ఫీజులను తగ్గించాలన్నారు. ఈ మేరకు ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ లక్ష్మి నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర, శ్రీకాంత్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కళాశాలలకు సంబంధించిన సెమిస్టర్ ఫీజుల చెల్లింపు గడువును పొడిగించాలన్నారు. ఇప్పటికే విద్యార్థులు అన్ని విధాలుగా ఆర్థికంగా నష్టపోయారని, ఇప్పుడు పరీక్ష ఫీజులను సైతం పెంపుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సెమిస్టర్ ఫీజులను అధికంగా యూనివర్సిటీ పెంచిందన్నారు. ఒక్కో పేపర్‌కు రూ.200 అధికంగా పెంచారని, వన్ టైం పరీక్షకు ఒక్కో విద్యార్థి నుండి రూ.10వేల వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరిగే సెమిస్టర్‌కు ఫీజులను పెంచడం ద్వారా విద్యార్థులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు స్పందించి, ఫీజు గడువును పెంచాలని, పెంచిన పరీక్ష ఫీజులను తగ్గించాలన్నారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఫీజులు చెల్లించేలా అవకాశం కల్పించాలని ధర్మేంద్ర, శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## భారత వృద్ధి అంచనా 7.5 శాతం

### దక్షిణ ఆసియాలో ఆరు శాతం : ప్రపంచ బ్యాంకు వెల్లడి

**న్యూఢిల్లీ:**రెండు రోజుల క్రితం ముగిసిన ఆర్థిక సంవత్సరం (2023–24)లో భారత వృద్ధిరేటు 7.5 శాతంగాఉంటుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. దక్షిణ ఆసియాలో మొత్తంగా చూస్తే వృద్ధిరేటు అంచనా ఆరూ శాతంగా ఉంటుందని కూడా ప్రపంచబ్యాంకు వెల్లడించింద. దక్షిణ ఆసియా అభివృద్ధి పరిణామాలపై మంగళవారంనాడు ప్రపంచబ్యాంకు ఈ అంచనాలను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధిరేటును 6.1 శాతంగా ప్రపంచబ్యాంకు పేర్కొంది. మొన్న ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధిని 1.2 శాతం మేరకు సవరించింది. సేవారంగం, పారిశ్రామిక రంగాలు దూసుకుపోతాయన కూడా తన నివేదికలో ప్రపంచబ్యాంకు పేర్కొంది. బంగ్లాదేశ్‌లో కొత్త ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 5.7 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. బంగ్లాదేశ్‌లో ఆర్థిక కార్యకలాపాల వృద్ధికి భారీ ద్రవ్యోల్బణం, వాణిజ్యం, విదేశీ మారకంపై ఉన్న ఆంక్షలు పెద్ద ఆటంకాలుగా ఉన్నాయని కూడా పేర్కొంది. అదేవిధంగా పాకిస్థాన్‌లో కొత్త ఆర్థిక సంవత్సరంలో వాణిజ్యరంగలో విశ్వాసం పుంజుకుందనీ, ఆర్థిక వృద్ధి 2.3 శాతం మేరకు వృద్ధి సాధిస్తుందని ప్రపంచబ్యాంకు నివేదిక అంచనా వేసింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో పాకిస్థాన్ ఆర్థికంగా కుప్పకూలింది. కాగా శ్రీలంకలో వృద్ధి 2025ల 2.5 శాతం మేరకు బలపడుతుందనీ, కొంతమేరకు చెల్లింపులు, విదేశీ మారకనిల్వలు, పర్యాటకరంగం కూడా బాగా వృద్ధి సాధిస్తాయని అంచనావేసింది. తాత్కాలిక వృద్ధి దక్షిణాసియా సాధించినప్పటికీ కూడా వాతావరణ సమస్యలు వెంటాడతాయని కూడా ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా విభాగం వైస్ ప్రెసిడెంట్ మార్టిన్ రైసర్ హెచ్చరించారు. ప్రైవేటు పెట్టుబడులకు, ఉద్యోగితను బలోపేతం చేసుకోవడానికి దక్షిణాసియాలో దేశాలు చాలా పట్టుదలగా కృషి చేయాలని కూడా ఆయన అన్నారు. భౌగోళికపరమైన అవకాశాలను పెట్టుబడిగా చేసుకోవడంలో దక్షిణాసియా దేశాలు ప్రస్తుతానికి విఫలమయ్యాయని అన్నారు. పని ప్రదేశాలలో పెద్దసంఖ్యలో యువత వాటా పెంచినట్లయితే ఉత్పత్తి 16 శాతం మేరకు భారీగా వృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని కూడా ఆయన చెప్పారు. భారతదేశంలో ఆర్థిక కార్యకలాపాలు 2023 నాలుగో త్రైమాసికంలో ఆశ్చర్యకరమైన రీతిలో పెరిగాయన్నారు. ఫిబ్రవరి నెలలో కొనుగోలు సూచీ 60.6 వద్ద ఉందని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న 52.1 సగటు విలువ కంటే చాలా ఎక్కువ అని ఆయన ప్రశంసించారు. అదేవిధంగా భారతదేశ ద్రవ్యోల్బణం కూడా రిజర్వుబ్యాంకు నిర్దేశించుకున్న విధానాలు, పరిమితులకు లోబడి 2 నుండి 6 శాతం లోపే ఉందని కూడా అన్నారు. భారత్‌లో ఆర్థిక పరిస్థితులు సర్దుబాటుకు అనుగుణంగా అనుకూల పరిస్థితుల్లోనే ఉన్నాయన్నారు.



## తెలంగాణ ప్రయోజనాలే బిఆర్‌ఎస్ లక్ష్యం

### మాజీ మంత్రి హరీష్ రావు

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** స్వరాష్ట్ర సాధనకు పాటుపడి తెలంగాణ ప్రయోజనాల కొరకు పనిచేసే ఏకైక పార్టీ బిఆర్‌ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం భువనగిరిలోని సాయి కన్వెన్షన్‌లో బుధవారం జరిగింది. మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడా రు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి కొరకు పోరాడే ఉద్యమ పార్టీ ఒక్క బిఆర్‌ఎస్ మాత్రమే అని మళ్లీ అధికారంలోకి వచ్చేది కూడా బీఆర్‌ఎస్ పార్టీ అని అన్నారు. 2014 లో పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించుకున్న స్ఫూర్తితో 2024లోనూ గెలిపించాలని నలభై రోజు లు కష్టపడితే భువనగిరి పార్లమెంటు సీటు మనదే అని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మోసపూరిత ఎన్నికల హామీలను ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం ప్రజల కు తెలిసిందని కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని అన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్యామ మల్లేష్ బలహీన వర్గాల నేత అని ఎన్నో ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని వారిని పార్లమెంటుకు పంపితే భువనగిరి అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఆరు గ్యారంటీల్లో తొలి హామీ మహిళలకు 2500లనే అమలు చేయలేదని 2 లక్షల రుణమాఫీ, వడ్లకు 500 బోనస్, 4 వేల పింఛన్, 15 వేల రైతుబంధు, తులం బంగారం, 4 వేల నిరుద్యోగ భృతి, విద్యార్థులకు 5 లక్షల బ్యాంకు కార్డు, వీటిలో ఒక్క హామీ కూడా అమలు కాలేదని వివరించారు. ఢిల్లీలో తెలంగాణ గళం వినిపించాలంటే క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కార్యకర్తలు ధైర్యంగా ఉండి కెసిఆర్‌లా పోరాడాలని సూచించారు. తెలంగాణ ఉన్నంతకాలం భూమి ఉన్నంత కాలం గులాబీ జెండా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భువనగిరి బిఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జెడ్‌పి చైర్మన్ సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, బిఆర్‌ఎస్ నాయకులు బడుగుల లింగయ్య యాదవ్, కర్నె ప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్య, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.

# బిజెపి అధికారంలోకి వస్తే ప్రమాదం

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** బిజెపి తిరిగి కేంద్రంలో అధికారంలో వస్తే దేశానికి పెను ప్రమాదమని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మోదీ ప్రభుత్వం అడుగడుగున రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ భవిష్యత్తు 2024 పార్లమెంట్ ఎన్నికలు కీలకమని చెప్పారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడి ఈడి, ఐటి అధికారులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులపై దాడులు చేయిస్తూ అణిచివేసేందుకు కుట్ర పన్నారని అన్నారు. చివరకు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసి ప్రచారానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని చెప్పారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులకు ఆశ కల్పించిన మోడి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతున్నాని విమర్శించారు. రైతుల ఆదాయాన్ని డబుల్ చేస్తామని చెప్పి కార్పొరేట్ శక్తుల చేతుల్లో వ్యవసాయ రంగాన్ని పెట్టేందుకు కుట్రలు సాగిస్తున్నారని ఆరోపించా రు. బిజెపితో తెలంగాణకు జరిగిన ప్రయోజనం కంటే రాష్టానికి నష్టం ఎక్కువ జరిగిందని చెప్పా రు. కాజీపేట రైల్వే పనులు నిలిచిపోయాయని, మూడు ట్రైబల్ యూనివర్సిటి పనులు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాతా బిఆర్‌ఎస్ కనుమరుగు అవుతుందని జోస్యం చెప్పారు. ఆ పార్టీలో ఎవ్వరు కూడా ఉండరని, కేవలం కెసిఆర్ కుటుంబ సభ్యులే చివరికి మిగులుతారని అన్నారు. రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ తన ఉనికిని కాపాడుకునేందుకు పొలంబాట పట్టి అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందింస్తామన్నారు. కరువు కాంగ్రెస్‌తోనే వచ్చిందని ఆయన చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పా టు చేసినట్లు తెలిపారు. జిల్లా పర్యటన సందర్భం గా మాజీ సిఎం కెసిఆర్ జనరేటల్‌లో తలెత్తిన సమస్యను విద్యుత్ సమస్యగా అభివర్ణించడం సిగ్గుచేటన్నారు. ఎపి సిఎం జగన్మోహన్ రెడ్డిని తన వద్దకు పిలుచుకోని కృష్ణజలాలను ఆంధ్రాకు అడ్డగోలుగా తరలించి కృష్ణపరీవాహక ప్రాంతంలోని రైతులకు తీవ్రంగా నష్టం కలిగించారని అన్నారు. పోతిరెడ్డిపాడు ఎత్తును పెంచేందుకు సహకరించారని అన్నారు. హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో ఈనెల 6న పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజత్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్, చింతమళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ఎన్నికల నిబంధనలు పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయవద్దని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పోలీస్ ఎన్నికల శాఖ అధికారులను కోరారు. నగదు లావాదేవీల విషయంలో పోలీస్ ఈసి అధికారులు ఇబ్బందులకు గురిచేస్తుండటంతో బుధవారం క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపారులు, ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రం అందించి తమ ఇబ్బందులు వివరించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ వ్యాపారం చేసుకున్న అనంతరం వచ్చిన డబ్బులను మరుసటి రోజు బ్యాంకులో జమచేయడం వ్యాపారుల నిత్య ప్రక్రియ అని, ఎన్నికల నియమాల పేరుతో పోలీసులు, ఈసి అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వ్యాపారుల డబ్బులను సీజ్ చేస్తున్నారని, డబ్బులతో బ్యాంకుకు వెళ్లిన వారిని సైతం బయటకు పిలిచి సీజ్ చేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇది సరైంది కాదన్నారు. ఆధారాలు చూపినప్పటికీ డబ్బులు తిరిగి ఇచ్చే పరిస్థితి లేకుండా పోతుందని, ఈ విషయంలో వ్యాపారులకు మినహాయింపు ఇవ్వాలని, అనుమానం ఉంటే అక్కడికక్కడే పాత్రలు పరిశీలించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చాంబర్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కంభంపాటి రవి, ఉపాధ్యక్షులు అశోక్ రాఠీ, జాయింట్ సభ్యులు పల్లపోతు సాయి, మాజీ చాంబర్ కన్వీనర్ గుడాల అచ్యుతం, సభ్యులు పల్లపోతు ప్రేమసాయి, ముక్కా కనకేశ్వరరావు, రాంకుమార్ శారద, నారాయణదాస్, గోపాల్ పంచార్య, కూర శ్రీధర్, బ్రిజ్ లాల్ అగర్వాల్మ, హేష్ గోయల్, పెమ్మసాని అనిల్, విజయ రాఠీలు ఉన్నారు.

# ఎలక్టోరల్ బాండ్స్ దేశంలో అతిపెద్ద అవినీతి

### ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారతదేశంలో ఎలక్టోరల్ బాండ్స్‌దే అతిపెద్ద అవినీతి అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలపై ఈడి, సిబిఐ, ఐటీ సంస్థలను ప్రయోగించి, వేల కోట్ల దోపిడీకి బిజెపి పాల్పడిందన్నారు.

హైదరాబాద్ లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, వికలాంగుల విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి, నేతలు కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, మౌనికలతో కలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఇన్కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లకు బిజెపి పేటెంట్ ఇచ్చి, కార్పొరేట్ కంపెనీలపై దాడులు చేయించి, భయభ్రాంతుల కు గురి చేసిందన్నారు. కొంతమంది కార్పొరేట్ కంపెనీల యజమానులపై కేసులు పెట్టి అరెస్టులు చేయించిందన్నారు. వీటి నుండి నుండి తప్పించుకోవడానికి, ఈ కంపెనీలు ఎలక్టోరల్ బాండ్‌లను కొనుగోలు చేసి వేలాదికోట్లు బిజెపికి కట్టబెట్టాయన్నారు. దేశంలోని 41 కార్పొరేట్ గ్రూపులు మొత్తం 56 ఈడి, సిబిఐ, ఐటి దాడులను ఎదుర్కొన్నాయన్నారు. బిజెపికి మొత్తం రూ.2,592 కోట్లు విరాళంగా ఇచ్చాయని, వీటిలో రూ.1,853 కోట్లు దాడుల తర్వాత ఇవ్వబడ్డాయన్నారు. ఇటీవల విడుదలైన ఎలక్టోరల్ బాండ్ డేటా ప్రకారం 16 షెల్ కంపెనీలు రూ.543 కోట్ల విరాళాల్లో బిజెపికి రూ.419 కోట్లు విరాళంగా ఇచ్చాయని సుధాకర్ వివరించారు.



**నీరుగారిన కార్పొరేట్ కంపెనీలపై కేసులు..**

కార్పొరేట్ కంపెనీల నుండి బిజెపి దోచుకున్న వేలాదికోట్ల విరాళాలకు బదులుగా దేశంలోని 38 కార్పొరేట్ గ్రూపులకు రూ.3.8 లక్షల కోట్లను ప్రాజెక్టులు, కాంట్రాక్టులు కట్టబెట్టి, కార్పొరేట్ కంపెనీల యజమానులపై ఈడి, ఐటీ సంస్థలు పెట్టిన కేసులను నీరుగార్చారన్నారు. ఆరోబిందో ఫార్మా డైరెక్టర్ పి. శరత్ చంద్ర రెడ్డి, మద్యం వ్యాపారి మాగుంట రాఘవ రెడ్డి ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు నుండి తప్పించుకోవడానికి తమ కంపెనీలనుండి కోట్ల రూపాయలను విరాళంగా ఇచ్చి ప్రతిఫలంగా బెయిల్ పొందారన్నారు. బిజెపి లబ్దిదారుడైన పి. శరత్ చంద్ర రెడ్డి అప్రూవర్‌గా మరి తనపై ఉన్న కేసులను మాఫీ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాత్ర ఏమిలేదని, ఈడి కేసులో ఎలాంటి ఆధారాలు లేవన్నారు.

బిజెపికి రూ.55 కోట్లు విరాళంగా ఇచ్చిన పి. శరత్ చంద్ర రెడ్డికి ఈడి బెయిల్ మంజూరు చేయించి, అప్రూవర్‌గా మర్చి అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతరేకంగా సాక్ష్యం ఇప్పించిందన్నారు. బిజెపి ఓటమి భయంతోనే ఎన్నికల ముందు ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఏ పాత్రలేని అరవింద్ కేజ్రీవాల్‌ను జైలులో పెట్టిందన్నారు. ఇంకా చాలామంది విపక్ష నేతలను ఇరికించేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించి, తగిన గుణపాఠం చెబుతారని డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు.

## కరువుపై బిఆర్‌ఎస్ దుష్ప్రచారం

### మంత్రి శ్రీధర్ బాబు విమర్శ

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** కాంగ్రెస్ వచ్చి, కరువు తెచ్చిందంటూ బిఆర్‌ఎస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బిఆర్‌ఎస్ పార్టీ, కరువు పేరుతో రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ఎంఎల్‌ఏ ప్రేంసాగర్‌రావు నివాసంలో పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ సమీక్షా సమావేశం అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలిచే అవకాశం ఉందని, కాంగ్రెస్కు ఎక్కువ సీట్లు వస్తాయనే, బిఆర్‌ఎస్ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందన్నారు. వర్షాభావ పరిస్థితులపై కెటిఆర్ ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వర్షాలు పడకపోతే, ఇప్పుడు సాగు నీటి సమస్య ఉత్పన్నమైందన్నారు. విజ్ఞతతో వ్యవహరించాలని, ప్రకృతి వైపరిత్యాలకు ఎవరూ ఏమీ చేయలేరని మంత్రి పేర్కొన్నారు. ప్రజల డబ్బును ప్రజలకే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.మిషన్ భగీరథ తప్పుడు పథకమని, బిఆర్‌ఎస్ కంటే ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఊరూరికి మంచినీటి సరఫరా చేసినట్లు శ్రీధర్‌బాబు చెప్పారు.బిఆర్‌ఎస్ వచ్చాక, అప్పటి వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.



మంచినీటి సరఫరా చేస్తామని రూ.45 వేల కోట్లు ఖర్చు పెట్టారని దుయ్యబట్టారు. రూ.45 వేల కోట్లు ఖర్చు పెట్టినా, నీరు ఇవ్వలేకపోయారని పేర్కొన్నారు. ప్రజలందరికీ మంచినీటి సదుపాయం కల్పిస్తామని శ్రీధర్బాబు స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ మంచి విద్యావంతుడు అని, కాకా వెంకటస్వామి ని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వస్తున్నారని తెలిపారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే యువతకు టికెట్లు ఇవ్వాలని వంశీకి టికెట్ ఇచ్చారని, మంచి మెజారిటీతో ఆయనను గెలిపించాలని కోరారు. మీడియా సమావేశంలో రామగుండం ఎంఎల్‌ఏ రాజ్ ఠాకూర్, ఎంఎల్‌ఏ గడ్డం వినోద్ కుమార్, ఎంఎల్‌ఏ విజయరమణా రావు, ఎంఎల్‌ఏ వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎంఎల్‌ఏ అడ్లూరి లక్ష్మణ్, పెద్దపల్లి ఎంపి అభ్యర్థి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

### వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో శాంతి యుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్, కేంద్ర ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్వర్ కుమార్, డా. సుఖ్ బీర్ సింగ్ సంధు లతో కలసి బుధవారం అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. హైదరా బాద్ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డిజిపి రవిగుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివరించారు. రాష్ట్రంలో మొత్తం మీద శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది ప్రశాంతంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, భూపాల పల్లి, ములుగు జిల్లాలపై, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ తో సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించి నట్లు, తెలంగాణా కు 860 కిలోమీటర్ల నాలుగు రాష్ట్రాల సరిహద్దు ఉందని,154 చెక్ పోస్టులు తెరిచామని తెలిపారు.



పోలీసు, ఎక్సైజ్, కమర్షి యల్ టాక్స్, రవాణా శాఖలు సరిహద్దు రాష్ట్రాల తో కోఆర్డినేషన్ సమావేశాలను నిర్వహించా యని పేర్కొన్నారు. ఇప్పటివరకు రూ. 69 .66 కోట్లను స్వాధీన పర్చుకున్నామని, వీటిలో రూ. 27 .38 నగదు, 10 కోట్ల విలువైన మద్యం, రూ. 16 .14 విలువైన డ్రగ్స్, నార్కో టిక్స్ స్వాధీన పర్చుకోగా, రూ. 7 .49 కోట్ల విలువైన మెటల్స్ స్వాధీన పర్చుకున్నామని వివరించారు.

రాష్ట్రానికి 60 కంపెనీల కేంద్ర పారా మిలటరీ బలగాలు వచ్చాయని, మరో 100 కంపెనీల బలగాలు త్వరలోనే రానున్నా యని వివరించారు. మర్చి 16 వతేదీ నుండి ఇప్పటివరకు 6022మందిని బైండ్ ఓవర్ చేశామని తెలియచేసారు.

## స్వప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారు

### కవ్వంపల్లి సత్యనారాయణ

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** బిజెపి మతతత్వ పార్టీ అని తెలిసి కూడా మంద కృష్ణ మాదిగ ఆ పార్టీకి మద్దతుగా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మనుకొండూరు ఎంఎల్‌ఎ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. గాంధీభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వప్రయోజనాల కోసం మంద కృష్ణ మాదిగ పార్టీలు మారుతున్నారని, మంద కృష్ణ ని కెసిఆర్ జైల్లో పెడితే ఆదుకుంది ఎవరనేది గ్రహించాలని అన్నారు. దళితులందరు కాంగ్రెస్ వెంటే ఉన్నారని చెప్పారు. ఎస్‌సి వర్గీకరణ కచ్చితంగా కాంగ్రెస్ కే సాధ్యమని స్పష్టం చేశారు.



# పోస్టల్ బ్యాలెట్ ఓటుకోసం వివరాలు అందించాలి

### కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం శాఖల వారిగా వివరాలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందజేసేందుకు గాను ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారిగా పనిచేస్తున్న ఉద్యో గులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పేరు, హోదా ఓటర్ గుర్తింపు కార్డు నెంబర్, సెల్ ఫోన్ వంటి వివరాలతో పూర్తి చేసిన ఫారంను అందజేయాలన్నారు. అక్రిడేషన్ పాత్రికేయులకు పార్లమెంట్ ఎన్నికల కవరేజ్ కొరకు ఆథరైజేషన్ లెటర్‌తో పాటు పోస్టల్ బ్యాలెట్‌ను అందజేస్తామని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్, ఆర్‌డిఓలు కొమురయ్య, వెంకన్న తదతరు లు పాల్గొన్నారు.

**పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం, వివి ప్యాడ్ ర్యాండమైజేషన్**

పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వయించడం కోసం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గధర్మకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లాలో మొదటి విడత ఈవిఎం, ర్యాండమైజేషన్ జరిగిందన్నారు. జనగామ, స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లోని 869 పోలింగ్ కేంద్రాలకు ఆన్‌లైన్ ద్వారా ఈవిఎంల కేటాయింపు జరిగిందన్నారు. జనగామ నియోజకవర్గానికి 278 పోలింగ్ కేంద్రాలకు గానాఉ 347 కంట్రోల్ యూనిట్లు, 147బ్యాలెట్ యూనిట్లు, 389 వివి ఫ్యాట్లు, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో 295 పోలింగ్ కేంద్రాలకు గాను 368 కంట్రోల్ యూనిట్లు, 368 బ్యాలెట్ యూనిట్లు, 413 వివి ప్యాట్‌లు, కేటాయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో స్టేషన్‌ఘనపూర్, జనగామ ఆర్‌డిఓలు వెంకన్న, కొముర య్య, కలెక్టరేట్ ఏఓ రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు, తహాశీల్దార్లు, ఈడిఎం దుర్గారావు, ఎన్‌ఐసి జాయింట్ డైరెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, రావెల రవి, ఏగుర్ల బిజయభాస్కర్, విజేందర్, జోగు ప్రకాష్, తేజావత్ అజయ్‌కుమార్, మడిపడిగ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల గురించి పట్టించుకోలేదు

### ఎఐసిసి కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల గురించి పట్టించుకోలేదని, ఇప్పుడు మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు ఎండిన పంటలు చూపిస్తూ మాట్లాడడం హాస్యాస్పదం గా ఉన్నదని ఎఐసిసి కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నా రు. గాంధీభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ లాంటి ప్రతిపక్ష నాయకుడు ఉండటం దురదృష్ట కరమని వ్యాఖ్యానించా రు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నకిలీ విత్తనాల కుంభకోణం జరిగిందని, వందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. గడిచిన నాలుగు నెలల్లో 63 మంది రైతు లు ఆత్మహత్యలు జరిగాయని, అందులో రైతులు కానీ వారు సగంమంది ఉన్నారని తెలిపారు.



# Format C-7

(for political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.
(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition (C) no. 2192 of 2018 in WP((A no.536 of 2011)

**Name of Political Party** : **INDIAN NATIONAL CONGRESS**

**Name of the Election** : **GENERAL ELECTION TO LOK SABHA - 2024**

**Name of State/UT** : **TELANGANA STATE**

1) Name of the Constituency : **01-ADILABAD**
Name of the candidate : **SMT. ATHRAM SUGUNA**

| Sl. No. | | | | |
|---|---|---|---|---|
| 1 | Criminal antecedents | | | |
| | a. | Nature of the offences | 1. U/S. 147, 188, 332, 353, 427, 120-B, 307, 153-A IPC Sec 3 of PDPP Act<br>2. U/S. 147, 188, 353, 427, 120-B, 307 153-A IPC Sec 3 of PDPP Act<br>3. U/S. 147, 188, 353, 427, 120-B, 307, 153-A IPC Sec 3 of PDPP Act<br>4. U/S.147, 448, 427, 120-B,188 IPC<br>5. U/S.457, 380, 307, 120-B IPC<br>6. U/S 457, 380, 435, 120-B,188 IPC<br>7. U/S 457, 380, 435, 120-B, 188 IPC<br>8. U/S 395, 398, 120-B, 188 IPC<br>9. U/S 457, 380, 435, 120-B,188 IPC<br>10. U/S 457, 380, 435, 120-B, 188 IPC<br>11. U/S 395, 398, 120-B, 188 IPC<br>12. U/S. 395, 398, 120-B, 188 IPC<br>13. U/S.448, 427, 120-B, 188 IPC<br>14. U/S. 427, 120-B, 188 IPC<br>15. U/S. 395, 398, 427, 120-B 188 IPC<br>16. U/S. 395, 398, 120-B,188 IPC<br>17. U/S 447, 427, 307, 120-B 188 IPC<br>18. 395, 398, 427, 120-B 188 IPC<br>19. 395, 398, 120-B,188, 427 IPC<br>20. U/S. 447, 448, 427, 307, 120-B, 188 IPC<br>21. U/S 448,427,120-B,188 IPC<br>22. 395, 398, 120-B, 188, 427 IPC<br>23. U/S. 447, 427, 435, 120-B,188 IPC<br>24. U/S 147, 148, 120-B, 427, 395, 436 r/w 149 IPC<br>25. U/S. 147, 148, 120-B, 427 r/w 149 IPC<br>26. U/S.147, 148, 427, 120-B,188 r/w 149 IPC<br>27. U/S 147, 148, 427, 120-B,188 r/w 149 IPC<br>28. U/S.147, 148, 427, 120-B,188 r/w 149 IPC<br>29. U/S 147, 148, 427, 435, 120-B, 188 r/w 149 IPC<br>30. U/S 147, 427, 120-B, 435, 188 r/w 149 IPC<br>31. U/S.147, 148, 307, 120-B, 188 r/w 149 IPC<br>32. U/S. 144, 147, 148, 427, 436, 395, 120-B, 188 r/w 149 IPC<br>33. U/S.144, 147, 427, 436, 120-B, 188 r/w 149 IPC<br>34. 144, 147, 148, 427, 436, 395, 120-B, 188 r/w 149 IPC<br>35. U/S.120-b, 147, 148, 324 ,307, 505(2) r/w 34 IPC<br>36. U/S 147, 148, 427, 436, 120-B,188, r/w 149 IPC<br>37. U/S.147, 148, 427, 436, 120-B, 188, r/w 149 IPC<br>38. U/S 147, 148, 427, 436, 120-B, 188,r/w 149 IPC<br>39. U/S 147,148,427,120-B,188 r/w 149 IPC<br>40. U/S.147,148,448,427,324,436,188 r/w 149 IPC<br>41. U/S.143,186,283,341,149 IPC<br>42. U/S 188 r/w 34 IPC<br>43. U/S.188,143,341,186,290 r/w 149 IPC<br>44. U/S.143,186,188,149 IPC<br>45. U/S188,341 r/w 149 IPC<br>46. U/S. 384,294-B,506 r/w 34 IPC<br>47. U/S147,353,448,341 r/w 149 IPC<br>48. U/S.120-b, 188, 143 r/w 149 IPC<br>49. U/S. 151 IPC<br>50. U/S 147,188 r/w 149 IPC<br>51. U/S.120b IPC, 10,13,17,18,18(B),40 UAA, 8(I)(II), T | |
| | b. | Case no. | 1. Cr. No.245/2017 in P.S. Utnoor<br>2. Cr. No.246/2017 in P.S.Utnoor<br>3. Cr. No247/17 in P.S.Utnoor<br>4. Cr. No249/17 in P.S.Utnoor<br>5. Cr. No250/17 in P.S.Utnoor<br>6. Cr. No251/17 in P.S.Utnoor<br>7. Cr. No252/17 in P.S.Utnoor<br>8. Cr. No253/17 in P.S.Utnoor<br>9. Cr. No254/17 in P.S.Utnoor<br>10. Cr. No255/17 in P.S.Utnoor<br>11. Cr. No256/17 in P.S.Utnoor<br>12. Cr. No257/17 in P.S.Utnoor<br>13. Cr. No258/17 in P.S.Utnoor<br>14. Cr. No259/17 in P.S.Utnoor<br>15. Cr. No260/17 in P.S.Utnoor<br>16. Cr. No261/17 in P.S.Utnoor<br>17. Cr. No262/17 in P.S.Utnoor<br>18. Cr. No263/17 in P.S.Utnoor<br>19. Cr. No264/17 in P.S.Utnoor<br>20. Cr. No265/17 in P.S.Utnoor<br>21. Cr. No266/17 in P.S.Utnoor<br>22. Cr. No267/17 in P.S.Utnoor<br>23. Cr. No268/17 in P.S.Utnoor<br>24. Cr. No269/17 in P.S.Utnoor<br>25. Cr. No270/17 in P.S.Utnoor<br>26. Cr. No271/17 in P.S.Utnoor<br>27. Cr. No272/17 in P.S.Utnoor<br>28. Cr. No273/17 in P.S.Utnoor<br>29. Cr. No274/17 in P.S.Utnoor<br>30. Cr. No275/17 in P.S.Utnoor<br>31. Cr. No276/17 in P.S.Utnoor<br>32. Cr. No277/17 in P.S.Utnoor<br>33. Cr. No278/17 in P.S.Utnoor<br>34. Cr. No279/17 in P.S.Utnoor<br>35. Cr. No281/17 in P.S.Utnoor<br>36. Cr. No283/17 in P.S.Utnoor<br>37. Cr. No. 284/17 in P.S.Utnoor<br>38. Cr. No.285/17 in P.S.Utnoor<br>39. Cr. No.287/17 in P.S.Utnoor<br>40. Cr. No.293/17 in P.S.Utnoor<br>41. Cr.No.91/11 in P.S. Utnoor<br>42. Cr. No.227/17 in P.S.Utnoor<br>43. Cr. No.150/18 in P.S.Utnoor<br>44. Cr. No.177/18 in P.S.Utnoor<br>45. Cr.No.168 /17 in P.S.Utnoor<br>46. Cr. No.261/19 in P.S.Utnoor<br>47. Cr. No.254/19 in P.S.Utnoor<br>48. Cr.No.55/18 in P.S. Indervelly<br>49. Cr. 32/20 in P.S.Utnoor<br>50. Cr. No. 35/17 in Sirpur (U) Dist. Asifabad<br>51. Cr. No. 169/20 in P.S. Thdvai, Dist. Mulugu. | |
| | c. | Name of the Court | 1 to 40 & 48 to 51: Summons not yet served, as such not aware of the Case Number and Court<br>41. CC. No. 197/20212 in JFCM Utnoor<br>42. CC. No. 32/2020 in JFCM Utnoor<br>43. CC. No. 306/2021 in JFCM Utnoor<br>44. CC. No. 279/2021 in JFCM Utnoor<br>45. CC. No. 388/2021 in JFCM Utnoor<br>46. CC. No. 31/2020 in JFCM Utnoor<br>47. CC. No. 481/2021 in JFCM Utnoor | |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | | No |
| | e. | Date of conviction, if any | | No |
| | f. | Details of punishment undergone, if any | | No |
| | g. | Any other information required to be given | | NIL |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | | He is a well-known public figure. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | | As per wishes of the congress workers of the constituency. |

**2) Name of the Constituency : 04-NIZAMABAD**
**Name of the candidate : THATIPARTHI JEEVAN REDDY**

| Sl. No. | | | | |
|---|---|---|---|---|
| 1 | Criminal antecedents | | | |
| | a. | Nature of the offences | Sec.188, I7I G) IPC(FIR. No. 107/2018 P.S. Sarangapoor)<br>Allegation that on 26-II-2018 T.Jeevan Reddy along with Gaddar held Road show in Pembalta Laxmidevpally, Rachapally villages without taking proper permission from Returning Officer and violated Model code Conduct. | |
| | b. | Case no. | C.C. No. 551 of 2019 | |
| | c. | Name of the Court | Spl. Mobile Court (PCR) Karimnagar(For Appearance on 08-05-2024) | |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | | No |
| | e. | Date of conviction, if any | | No |
| | f. | Details of punishment undergone, if any | | No |
| | g. | Any other information required to be given | | NIL |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | | Present MLC and he is a well-known public figure. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | | As per wishes of the congress workers of the constituency. |

**3) Name of the Constituency : 05-ZAHIRABAD**
**Name of the candidate : SURESH SHETKAR**

| Sl. No. | | | | |
|---|---|---|---|---|
| 1 | Criminal antecedents | | | |
| | a. | Nature of the offences | Cr.No.107/2020, U/s, 406, 409, 420 r/w 34 IPC, 156(3), Cr. P.C. of PS Narayankhed | |
| | b. | Case no. | CRLP No. 2385 of 2020 | |
| | c. | Name of the Court | Hon'ble of High Court vide IA No.2 of 2020 | |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | | No |
| | e. | Date of conviction, if any | | No |
| | f. | Details of punishment undergone, if any | | No |
| | g. | Any other information required to be given | | NIL |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | | He is a well-known public figure and Ex-MP. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | | As per wishes of the congress workers of the constituency. |

**4) Name of the Constituency : 06-MEDAK**
**Name of the candidate : NEELAM MADHU**

| Sl. No. | | | | |
|---|---|---|---|---|
| 1 | Criminal antecedents | | | |
| | a. | Nature of the offences | 1. Sec.145,151,186,188,341 r/w sec.149 of IPC<br>2. Sec.145,151,186,188,341 r/w sec.149 of IPC<br>3. Sec.147,148,109,452,324,306/ 511 r/w Sec. 149 of IPC<br>4. Sec. 120B,420, 468,471,447,427,506 r/w 34 of IPC<br>5. Sec. 188,290 Of IPC and Sec.3 of PDPP Act<br>6. Sec.143,332,506,188,109 r/w Sec. 149 of IPC<br>7. Sec.420,406,120B,447 of IPC<br>8. Sec.120B,420,406,504,416,423,464,471,506 r/w Sec.34 of IPC<br>9. Sec.420 of IPC<br>10. Sec.447,427,504 &506 of IPC | |
| | b. | Case no. | 1. FIR.No.477/2023: Investigation Stage<br>2. FIR.No.691/2023: Investigation Stage<br>3. FIR.No.85/2023: Investigation Stage<br>4. FIR.No.284/2023: Investigation Stage<br>5. FIR.No.191/2023: Investigation Stage<br>6. FIR.No.192/2023: Investigation Stage<br>7. FIR.No.338/2022: Investigation Stage<br>8. FIR.No.149/2022: Investigation Stage<br>9. FIR.No.687/2021: Investigation Stage<br>10. FIR.No.376/2021: Investigation Stage | |
| | c. | Name of the Court | 1 to 10 Hon'ble JFCM at Sangareddy: | |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | | No |
| | e. | Date of conviction, if any | | No |
| | f. | Details of punishment undergone, if any | | No |
| | g. | Any other information required to be given | | NIL |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | | He is a well-known public figure. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | | As per wishes of the congress workers of the constituency. |

(తరువాయి 5వ పేజీలో)

(4వ పేజీ తరువాయి)

**5) Name of the Constituency : 10-CHEVELLA**
**Name of the candidate : Dr. GADDAM RANJITH REDDY**

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1 | Criminal antecedents | | |
| | a. | Nature of the offences | Offence under Section 504 of the Indian Penal Code. |
| | b. | Case no. | 87/2024, Banjara Hills PS, Hyderabad District. |
| | c. | Name of the Court | 3rd ACMM Court, Nampally, Hyderabad. |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | No |
| | e. | Date of conviction, if any | No |
| | f. | Details of punishment undergone, if any | No |
| | g. | Any other information required to be given | NIL |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | The selected candidate is a sitting member of parliament (Lok Sabha) representing Chevella constituency. During his tenure he has notable achievements to his credit including getting sanctions for Major development works in the fields of infrastructure, health and irrigation projects. He is available to the public all the time and especially his services at the time of covid were laudable. He has stood top among all the members of parliament from Telangana in representing the issues of public in the parliament. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | The candidate has no criminal antecedents excepting a case registered recently by the candidate contesting from BJP on flimsy grounds. It is a false case of intentional insult which is far from the truth. The candidate is a post graduate in veterinary science and this qualification enables him to grasp the problems of constituency leading to serving the public with efficiency. His candidature may be selected as he has a clear record and has excellent public relations. |

**6) Name of the Constituency : 11-MAHABUBNAGAR**
**Name of the candidate : CHALLA VAMSI CHAND REDDY**

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1 | Criminal antecedents | | |
| | a. | Nature of the offences | 1. Unlawful assembly, Obstructing public servant. (U/s,143,341,r/w149IPC).<br>2. Dis Obedience to order duly promulgated by a public servantU/s.188 IPC.<br>3. Wrongfully restrains, Mischiefcausing loss or damage,U/s.341,342,427, r/w 34 IPC. |
| | b. | Case no. | (1) CRLA 216/2021 (2) STC.No.942/2020 (3) C C No.35/2020 |
| | c. | Name of the Court | 1. High Court of Telangana.<br>2. 1st Class, Judicial Magistrate, Kalwakurthy, Nagarkurnool Dist.Telangana State.<br>3. 2-III, Addl Jr. Civil Judge cum III - Adl. JMFC, Mahabubnagar. |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | Yes |
| | e. | Date of conviction, if any | 24/03/2021, C.C.No.5/2019, Spl. Sessions Judge, Hyderabad, |
| | f. | Details of punishment undergone, if any | 24/03/2021, Sentenced to pay Rs.3500/- fine, in C.C.No.5/2019, Spl. Sessions Judge, Hyderabad, |
| | g. | Any other information required to be given | C.C.No.5/2019, Spl. Sessions Judge, Hyderabad, Appealed in the High Court of Telangana State, Hyderabad. Case No. CRLA 216/2021 |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | Having vast experience as a social worker, and worked for the party in various states and for various wings of the party, and served as a MLA from the Kalwakurthy constituency, and contested as a MP from the MAHABUBNAGAR constituency in 2019 Lok Sabha general elections, and having good image and relations with constituency Public, MLA's and party workers. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | Party believes that outcome will be not adverse. |

**7) Name of the Constituency : 12-NAGAR KURNOOL**
**Name of the candidate : Dr. MALLU RAVI**

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1 | Criminal antecedents | | |
| | a. | Nature of the offences | 1)Cr.No.86/2005 PS Pedda Kothapally, TG,<br>2) Crime no.268/2017 dated 13/05/2013 PS Jadcherla, TG<br>3)FIR No.285/2017 dated 28/08/2017 PS Jadcherla, TG<br>4)U/S 143.145,147 R/W149.120B,341,336,427,152,153,506 of IPC and Sec 3 0f PDPP Act<br>5) Cr.No.2192/2022 of cybercrime Police station, Hyderabad |
| | b. | Case no. | 1)CC No.241/2008 (old) CC No.114/2015 JFCM Court, Kollapur, TG<br>2)JFCM Court Mahabubnagar<br>3)CC No.340 of 2018 JFCM Court, Mahabubnagar<br>4)CR.No.292 of 2022 dated 16/06/2022<br>5)Cr.No.2192/2022 |
| | c. | Name of the Court | 1)JFCM Court, Kollapur, TG<br>2)JFCM Court, Mahabubnagar<br>3)JFCM Court, Mahabubnagar<br>4)XIV Addl. Metropolitan Magistrate Court: Nampally<br>5)JFCM Court, Nampally |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | No |
| | e. | Date of conviction, if any | No |
| | f. | Details of punishment undergone, if any | No |
| | g. | Any other information required to be given | Crime no. 292 of 2022 was Registered by Punjagutta Sub Inspector of Police on 16/06/2022.On 12/01/2023 I replied to the notice issued under section 41-A of CRPC dated 04/01/2023. |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | The candidate has a long and distinguished political and electoral track record. He has in the past served as Senior vice president of Telangana Pradesh congress committee. He was a member of parliament in 13th LokSabha. He was Andhra Pradesh state government's special Representative in Delhi.Also He Served as MLA in Jadcherla Constituency. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | The sole case is a politically motivated case where even charges have not been framed. Moreover, as a senior party leader with wide and deep experience, no other individuals with commensurate experience could be identified. |

**8) Name of the Constituency : 13-NALGONDA**
**Name of the candidate : KUNDURU RAGHUVEER REDDY**

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1 | Criminal antecedents | | |
| | a. | Nature of the offences | Offence: U/s 269, 188 IPC & Sec 57 Disaster Management Act. |
| | b. | Case no. | FIR No.119/2021; dt: 10-04-2021 |
| | c. | Name of the Court | U/s 173 Cr. P.C,, JFCM, Nidamanooru |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | No |
| | e. | Date of conviction, if any | No |
| | f. | Details of punishment undergone, if any | No |
| | g. | Any other information required to be given | NIL |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | He is a well-known public figure. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | As per wishes of the congress workers of the constituency. |

**9) Name of the Constituency : 14-BHONGIR**
**Name of the candidate : CHAMALA KIRAN KUMAR REDDY**

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1 | Criminal antecedents | | |
| | a. | Nature of the offences | 1. U/s 143, 341, 506 R/w 149 IPC & Sec 8 (b) National Highway Act-1956<br>2. U/s 171 (C) r/w 171(F), 153, 505 (1) (b) (c) IPC 21/76 CP Act |
| | b. | Case no. | 1. CC 258/2022; FIR No. 48/2022; dt: 11-04-2022; PS Shaligouraram<br>2. FIR 217/2023; dt: 04-11-2023 |
| | c. | Name of the Court | 1. U/s 173 Cr. P.C. JFCM, Nakrekal<br>2. Sec r/w 177 M.V. Act at Begum bazar Police Station |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | No |
| | e. | Date of conviction, if any | No |
| | f. | Details of punishment undergone, if any | No |
| | g. | Any other information required to be given | NIL |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | Mr Chamala Kiran Kumar Reddy is not just a people's leader but also a sincere and dedicated foot soldier to the party. He worked meticulously to strengthen the party's grassroots in the Bhongir parliamentary constituency in the recently concluded state assembly elections where the party has put up an astounding performance winning 6 out of 7 MLA seats. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | The charges levelled against Mr Chamala Kiran Kumar Reddy are politically motivated and non-substantive. The outgoing BRS government resorted to legal intimidation to curtail his strong voice of dissent. This proves his dedication towards working for a progressive society beyond personal comfort which puts him ahead of other contestants. |

**10) Name of the Constituency : 16-MAHABUBABAD**
**Name of the candidate : PORIKA BALRAM NAIK**

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1 | Criminal antecedents | | |
| | a. | Nature of the offences | (1) 138, Negotiable instrument act (2) 138, N.I. Act. (3) 3820 of IPC (Stay Order by HC, Chennai), Sec 363, 384, 386, 385, 387, 506 (2) of IPC (4) Sec 188/341, 149 of IPC (5) Sec. 143/147/149/186/188/341 of IP |
| | b. | Case no. | (1) CC. NI 2091/2020, 102/2019(2)STC NI 3347/2021 (3) CC No.412/2021 (4) 102/2019 (5) 156/2021 |
| | c. | Name of the Court | 1. X Additional Metropolitan Magistrate, Cyberabad<br>2. X MM. Court, Nampally (Manoranjan)<br>3. XVII MM Saidapet Court, Chennai<br>4. Principal Judicial First-Class Magistrate, Mahabubabad<br>5. Principal Judicial First-Class Magistrate, Mahabubabad |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | Yes |
| | e. | Date of conviction, if any | No |
| | f. | Details of punishment undergone, if any | No |
| | g. | Any other information required to be given | NIL |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | He is former central minister. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | As per wishes of the congress workers of the constituency. |

**11) Name of the Constituency : 08-SECUNDERABAD**
**Name of the candidate : DANAM NAGENDER**

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1 | Criminal antecedents | | |
| | a. | Nature of the offences | Allegation of VoluntarilyCausing Hurt & Criminal Intimidation |
| | b. | Case no. | CC No. 120/2020 |
| | c. | Name of the Court | Hon'ble Special Sessions Judge for Trial of Criminal Cases Relating to Elected Mp's & MLA's of the The State of Telangana, Hyderabad |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | Yes |
| | e. | Date of conviction, if any | 07-07-2021 |
| | f. | Details of punishment undergone, if any | CRLA No. 279/2021 pending on the file of the Hon'ble High Court of Telangana, Hyderabad. The Hon'ble High Court in I.A.No. 1 of 2021 in CRLA No. 279 of 2021 suspended the sentence imposed by Trial court till the disposal of the CRLA No. 279 of 2021 vide its order Dt. 28/07/2021. The appeal is pending for disposal before the Hon'ble High court. |
| | g. | Any other information required to be given | NIL |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | Widely respected popular personality in the masses elected as Member of Assembly (MLA) Six times worked as GHCC president and also worked as Minister for the state Government. serving for the public since more than 40 years and worked for the party for more than 25 years. He is having strong cadre in the party as well as strong following in the public, he is well known to the public at large in the Secunderabad and Hyderabad area he use to given easy access to the public for any type of public service they required. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | Having edge over others, charges levelled are not backed are non-substantive, case long pending, party believes that outcome will be not adverse. |

**T.KUMAR RAO**
Sr. Vice President
Authorized Signatory

## ఫోన్‌ట్యాపింగ్‌లో రాధాకిషన్‌రావుకు ఏడు రోజుల పోలీసు కస్టడీ

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతంగా కొనసాగుతోంది. ఈకేసులో నాలుగవ ముద్దాయిగా చేర్చిన రాధాకిషన్‌రావు కస్టడీ కోరుతూ పోలీసులు వేసిన పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారించింది. రాధాకిషన్‌రావుకు 7 రోజుల పోలీసు కస్టడీకి అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గురువారం నుంచి 7 రోజుల పాటు రాధాకిషన్‌రావును పోలీసులు ప్రశ్నించనున్నారు. ఇదిలా ఉండగా తన ఫోన్ ట్యాప్ చేసి కోట్ల రూపాయలను వసూలు చేశారని తాజాగా రాధాకిషన్‌రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి ఫిర్యాదు చేశాడు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్ రావు, భుజంగ రావు, తిరుపతన్న, రాధాకిషన్ రావును నిందితులుగా చేర్చిన విషయం తెల్సిందే. ఇదివరకే రాధాకిషన్‌రావును విచారించిన పోలీసులు, పలు కీలక విషయాలు రాబట్టారు. ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ఫోన్ ట్యాప్ చేసినట్లు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం.

## సిఎంకు జవాన్ యాదయ్య కుటుంబసభ్యుల కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** అచ్చంపేట నియోజకవర్గం కొండారెడ్డిపల్లెకు చెందిన గతంలో దుండగుల కాల్పుల్లో మరణించిన జవాన్ యాదయ్య కుటుంబ సభ్యులు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల యాదయ్య భార్య సుమతమ్మకు ఉద్యోగంతో పాటు కుటుంబానికి ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా యాదయ్య కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘోర అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చనిపోయిన వారిని కంపెనీ డైరెక్టర్ రవి శర్మ ,ప్రోడక్షన్ ఇంచార్జ్‌లు సుబ్రహ్మణ్యం ,దయానంద్ మెయింటెనెన్స్ ఇంచార్జ్ సురేష్ పాల్‌లుగా గుర్తించారు. మృతదేహాలను సంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. సంఘటన స్థలానికి చేరకున్న పోలీసులు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను ఆదుపు చేశారు. క్షత గాత్రులను సంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో కాపాడాలంటూ మంటల్లో చిక్కుకున్న కార్మికులు ఆర్తనాదాలు పెట్టారు. ప్రమాదం సమయంలో వందల మీటర్ల దూరంలో మృత దేహాలు ఎగిరి పడినట్లు తెలుస్తోంది. రియాక్టర్ పేలడంతో మూడు భవనాలు కూలినట్లు సమాచారం పరిశ్రమలో మరో రియాక్టర్‌కు సైతం మంటలు వ్యాపించాయి. పరిశ్రమ పరిసరాల నుంచి ప్రజలను హూటాహుటీన పోలీసులు ఖాళీ చేయిస్తున్నారు. కంపెనీ ఎదుట మృతుల బంధువులు ఆందోళన చేశారు.

### పరిశ్రమలో ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ సమీపంలోని ఎస్‌బి ఆర్గానిక్స్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదాన్ని ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తక్షణమే సహాయక చర్యలు వేగవంతం చేసి, మంటలు అదుపులోకి తీసుకురావాలని అగ్నిమాపక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందజేయాలని ముఖ్యమంత్రి జిల్లా అధికారులకు సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రిసానుభూతి తెలియజేశారు.

## నిలబెట్టుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. పార్టీ నిధుల నుంచి 135 కోట్ల రూపాయలను ఐటి శాఖ తీసుకుందని, రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఆర్థికంగా తమను ఇబ్బంది పెట్టడమే ఈ చర్య వెనుక ఉన్న ఉద్దేశమని ఖర్గే పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఏమాత్రం వాటాలేని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఇప్పుడు 'దేశ భక్తి', 'దేశ సార్వభౌమాధికారం' గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. 'పాంచ్ న్యాయ్' హామీని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ గ్యారంటీ కార్డును పంపిణీ చేస్తున్నదని ఖర్గే వివరించారు. ఈ హామీని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఇంటింటికీ తీసుకెళ్లి, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తుందో వివరిస్తారని అన్నారు. పార్టీ ఇప్పటికే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో 'హాత్ బద్లేగా హాలాత్' నినాదాన్ని ప్రచారం చేస్తున్నామని, 14 భాషల్లో ముద్రించిన హామీ కార్డులను రాబోయే కొద్ది వారాల్లో దేశమంతటా ఎనిమిది కోట్ల కుటుంబాలకు తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చేరవేస్తారని అన్నారు. ఉద్యోగాల క్యాలండర్ ప్రకారం 'యువ న్యాయ్' కింద 30 లక్షల ఉద్యోగాలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అదే విధంగా 'పెహ్లీ నౌకరీ పక్కీ' కింద విద్యార్థులకు సంవత్సరానికి లక్ష లేదా నెలకు 8,500 చొప్పున సంవత్సర వేతనంతో కూడిన అప్రెంటిస్‌షిప్‌ను అందిస్తామని ప్రకటించింది. ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా చట్టాన్ని తీసుకొస్తామని, గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పిస్తామని కూడా హామీ ఇచ్చింది. 'యువ రోష్నీ' కింద యువకులకు రూ. 5,000 కోట్ల స్టార్టప్ ఫండ్‌కు, 'నారీ న్యాయం'లో భాగంగా ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల 'మహాలక్ష్మి ' హామీని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు రిజర్వ్ చేస్తామని, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు కేంద్రం ఇచ్చే జీతాన్ని రెట్టింపు చేస్తామని కూడా కాంగ్రెస్ తన 'పాంచ్ గ్యారంటీ'ల్లో హామీ ఇచ్చింది.

## విచారణ చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

అవినీతిని ఇష్టారాజ్యంగా ప్రోత్సహించిందని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలీసు వాహనాలలో అధికార పార్టీకి కోట్లాది రూపాయాల డబ్బులు తరలించారని విమర్శించారు. పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా తన విధులను నిర్వహించకుండా, అధికార పార్టీలకు దాసోహం కావడం అన్యాయమన్నారు. వారిపై ఇప్పటికీ ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోలేదని చాడ వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసు అధికారులు పోన్ ట్యాపింగ్, డబ్బులు తరలించే చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కంచె చేను మేసిన చందంగా ఉంటుందని దుయ్యబట్టారు. ఇది ప్రజాస్వామ్యానికే పెనుముప్పులాంటిందని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు కూడా టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలను విచారించి, చట్టబద్ధంగా శిక్షించాలని చాడ వెంకట్ రెడ్డి కోరారు.

# అధికారానికి అధికారులు దాసోహం

### తలకు చుట్టుకుంటున్న శృతిమించిన స్వామిభక్తి
### ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తర్వాత అధికారుల్లో ఆందోళన

**ప్రజాపక్షం/ ఖమ్మం :** అధికారులు కొందరు అధికార పార్టీకి దాసోహం అంటున్నారు. సాగిలా పడి చట్టాన్ని పక్కనపెట్టి పాలకుల మెప్పు పొందెందుకు ఏ పనైనా చేసేందుకు వెనుకాడడం లేదు. ఇటువంటి వ్యవహారంలో అమాత్యులు చెప్పిందే తరువాయి. విచక్షణ మరిచి ఆగమేఘాల మీద పనిచేస్తున్నారు. భూముల రిజిస్ట్రేషన్లు, తప్పుడు డాక్యుమెంట్ల సృష్టి, అక్రమ కేసులు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం అధికార పార్టీ కనుసన్నల్లోనే చేశారు. నియమ నిబంధనలు పక్కన పెట్టి కొందరు అధికారులు అధికార పార్టీ నేతల్లా వ్యవహరించారు. అందులో కొందరు ఇప్పుడు ఊసలు లెక్కపెడుతుండగా మరికొందరికి ఈ చర్య తప్పకపోవచ్చునన్న ప్రచారం జరుగుతుంది. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో పార్టీ పాలన కలగలిసి పోయాయి. పార్టీ కార్యక్రమాలు అధికారుల కార్యక్రమాలుగా మారిపోయాయి. అమాత్యుల నుంచో, సంబంధిత వ్యక్తుల నుంచో ఫోన్ వచ్చిందంటే చాలు అది చట్టబద్ధమా కాదా అని కనీస పరిశీలన చేసింది కూడా లేదు. ముఖ్యంగా రెవెన్యూ పోలీస్ అధికారుల తీరు మొత్తం వ్యవస్థను భ్రష్టు పట్టించింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అధికార మార్పిడి తర్వాత వెలుగు చూసింది కానీ అధికారం మారకపోతే ఈ ట్యాపింగ్‌కు ఎన్ని జీవితాలు బలయ్యేవో ఎందరి రాజకీయ జీవితాలు శూన్యంగా మిగిలేవో అంతు పట్టడం లేదు. కేసీఆర్ పోలీస్, రెవెన్యూ తో పాటు ఆయా నియోజక వర్గాలలో అధికారుల నియామకం స్థానిక శాసన సభ్యులకు అప్పగించడం, శాసన సభ్యులు లేనిచోట పార్టీ ఇంచార్జిలకు అప్పగించడంతో అధికార యంత్రాంగం ఒకవైపు తప్ప రెండవ వైపు చూడలేదు. అధికార పార్టీ నేతలు ఆ పార్టీకి చెందిన శాసన సభ్యులు ఏమి చెబితే అది చేశారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా అందులో అధికార పార్టీ నేతల హస్తం ఉంటే ఆ వైపు కన్నెత్తి చూడలేదు. వీడు మావాడే అంటే అతను ఏమి చెబితే అదే చేశారు. అప్పటి ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి మొదలు ఇప్పటి ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల్లో సైతం కొందరు అదే బాట నడిచారు. దేశంలోనే సంచలనం సృష్టించిన నయీం కేసులో కౌంటింగ్ మిషన్లే రోజుల తరబడి డబ్బు లెక్కించాయని కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయని మీడియాలో చెప్పిన అధికార యంత్రాంగం ఆ తర్వాత ఆ డబ్బు ఏమైంది, ఆ ఆస్తులు ఏమయ్యాయి. ఇంత వరకు వెల్లడించిన దాఖలాలు లేవు. పేపర్ లీకేజీ సహా అనేక కుంభకోణాలను మూసిపెట్టడంలో అధికార పార్టీకి తందానా అన్న అధికారుల హస్తమేనన్నది అందరికీ తెలిసిందే. ఇకా తహసీల్దార్లు, ఎస్‌ఐలు, సిఐల సంగతి చెప్పనలవి కాదు. ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు ఒక స్థాయిలో రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తే ఇక క్షేత్ర స్థాయి అధికారులు శాసన సభ్యుల అండతో రెచ్చిపోయారు. వారు కోరుకున్న కాడికి పోస్టింగ్ పొందడం ఆ తర్వాత వారి అడుగులకు మడుగులొత్తడం చేశారు. చాలా సందర్భాల్లో అధికార పార్టీ నేతలు పోలీస్ స్టేషన్లలో కూర్చుని ఎవరి పై కేసు పెట్టమంటే వారిపైనే కేసు నమోదు చేశారు. ఉదాహణకు ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో బాధితుల పైనే కేసులు నమోదు చేశారు. ఇక్కడి పోలీస్ అధికారి ఒకరు అధికార పార్టీ నేత చెప్పింది తప్ప చట్టాన్ని ఎప్పుడు పట్టించుకోలేదు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. చాలా పోలీస్ స్టేషన్లలో ఇదే తంతు కొనసాగింది. ఇక రెవెన్యూ అధికారులు అధికార పార్టీ నేతలు చెప్పిన కొందరి మాటలు విని బతికి ఉన్న వారికే మరణ ధృవీకరణ పత్రాలు ఇచ్చిన ఈ విషయమై ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయింది. ఈ గులాం గిరి సామాన్యులను తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. ఒక మాటలో చెప్పాలంటే పదేళ్ల పాలన సామాన్యున్ని చట్టానికి దూరం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు అధికారులు ఇదే ధోరణిని అవలంభిస్తున్నారు. ప్రజాప్రతినిధులు సైతం తమ ఆధిపత్యం అధికారులపై చెల్లుబాటు కావాలని భావిస్తున్నారు. అక్రమార్కులు ప్రజా ప్రతినిధుల చెంత చేరి అక్రమ సంపాదనకు ప్రాధాన్యతనిస్తున్నారు. మూడు నెలల మాసాల కాలాన్ని పరిశీలిస్తే తొలుత కాస్తా భయపడిన వారు ఇప్పుడు ఆ సంగతి మరిచిపోయారు. తప్పు చేయడం ప్రజాప్రతినిధుల శరణు చొచ్చడం వారు అభయ హస్తం ఇవ్వడం అలవాటుగా మారుతుంది. చట్టానికి లోబడి పనులను వేగవంతంగా చేయించుకోవడం అధికార పార్టీ నేతలకు అనాదిగా వస్తున్నదే కానీ చట్టవిరుద్ధమైన పనులు ప్రజాప్రతినిధుల అనుచరులు అధికారుల ముందు ఉంచడం అధికారులు కాదంటే బదిలీలు చేయించడం జరుగుతుంది. బదిలీకి భయపడి చట్టానికి అతీతంగా పనులు చేస్తే ఇప్పటి ఫోన్ ట్యాపింగ్‌లో పాలు పంచుకున్న అధికారుల మాదిరి ఊసలు లెక్కపెట్టాల్సి వస్తుంది. అధికారులు చెప్పిన పనులు చేయడం అంగీకారమే కానీ నిబంధనలను తోసిపుచ్చి ఇష్టారీతిగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు.

## కావ్యకు మద్దతు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

వనరులను కార్పొరేట్, పెట్టు బడి దారులకు దోచి పెట్టడమే పనిగా పెట్టుకున్నారని, హిందూత్వ వాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని అన్నారు. తమ మాట వినని వారిపై సీబీఐ, ఈడీ, ఐటీ లాంటి సంస్థలను ప్రయోగిస్తూ ప్రశ్నించే గొంతులు లేకుండా చేస్తున్నారని, మరోవైపు దళితులు, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగాయని అన్నారు.ఈ క్రమంలోనే దేశంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలతో సహా ప్రాంతీయ పార్టీలతో కలిసి ఇండియా కూటమిగా ఏర్పడడం జరిగిందన్నారు. ఈ రోజు కూటమి అభ్యర్థిగా కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న విద్యావంతురాలు కడియం కావ్య కు మద్దతు కోసం సీపీఐ, సీపీఎం నాయకులను కోరడం జరుగుతున్నదని చెప్పారు. కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకులుగా ఎమ్మెల్యే, ఎంపీ, డిప్యూటీ సీఎం గా పని చేశారని, కొందరు స్వార్థ పరులే ఆయనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. మంద క్రిష్ణ లాంటి వ్యక్తి తన వర్గ ప్రయోజనాల కోసం పోరాడకుండా బీజేపీ కి ఏజెంట్ గా మారి మాదిగలకు ద్రోహం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. దళితులు, మైనార్టీలపై దాడులు చేసే బీజేపీకి వంత పాడుతూ మతతత్వ వాదాన్ని పెంచుతున్నాడని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ నాయకులు కూడా బీజేపీ కే పరోక్షంగా మద్దతు తెలుపుతూ కడియం పై విమర్శిస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని, కేసీఆర్ పైత్యం వల్లే కాళేశ్వరం రీడిజైనింగ్ జరిగి పనికి రాకుండా పోయిందని అన్నారు.

**రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు పనిచేస్తాం :**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తెలిపారు. బీజేపీ పాలనలో గడిచిన పదేళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజల జీవితాలపై పెనుభారం మోపారని అన్నారు. తమ ప్రధాన లక్ష్యం బీజేపీ ఓటమే నని బీజేపీకి వంత పాడుతున్న బీఆర్ఎస్ ను కూడా పార్లమెంటు ఎన్నికలలో ఓడిస్తామన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా కడియం కావ్య గెలిస్తేనే విభజన హామీలైన బయ్యారం ఉక్కు, కాజీపేట రైల్వే పరిశ్రమలు సాధ్యమని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి,ఎన్. జ్యోతి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, మాజీ జిల్లా కార్యదర్శి సిర బోయిన కరుణాకర్, నాయకులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, షేక్ బాష్ మియా, పి. సుగుణమ్మ, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, బీఆర్ లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖకు కెటిఆర్ లీగల్ నోటీసులు

### ఎంఎల్ఎ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహేందర్‌రెడ్డికి కూడా.. వీరితోపాటు పలు మీడియా సంస్థలకు, యూట్యూబ్ ఛానల్స్‌కు మరోసారి నోటీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకు సంబంధం లేని విషయాల్లో తన పేరును ప్రస్తావిస్తూ అవాస్తవాలతో కూడిన ఆరోపణలు చేశారని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంఎల్ఎ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కె.కె.మహేందర్‌రెడ్డిలకు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు లీగల్ నోటీసులు పంపించారు. వారం రోజుల్లోగా మంత్రి కొండా సురేఖ, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కె.కె.మహేందర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. లేనట్లయితే తదుపరి న్యాయపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనకు ఏమాత్రం సంబంధం లేకపోయినా పదే పదే తన పేరును కుట్రపూరితంగా ప్రస్తావిస్తున్నారని కెటిఆర్ తెలిపారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా మాట్లాడుతున్న వీరిపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ మేరకు వారికి లీగల్ నోటీసులు పంపించారు. వీరితో పాటు ఎలాంటి ఆధారాలు లేకుండా తన పేరును ప్రస్తావిస్తూ అసత్యాలు ప్రచారం చేసిన మరికొన్ని మీడియా సంస్థలకు, యూట్యూబ్ ఛానల్‌లకు మరోసారి నోటీసులు పంపించారు. తనకు సంబంధం లేని అంశంలో తన పేరును, తమ పార్టీ పేరును ప్రస్తావిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కెటిఆర్ హెచ్చరించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి అయినా సరే వదిలిపెట్టేదే లేదని తేల్చిచెప్పారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తమకు ఉన్న రక్షణలను ఉపయోగించుకుని చర్యలు తీసుకుంటామన్నారు.

## విచారణ జరపడం లేదు?

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం కనిపిస్తోందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తన ఫోన్ తో పాటు సిబ్బంది, చివరకు డ్రైవర్ ఫోన్ లు కూడా టాపింగ్ చేసారని మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ అంశం సిఎం పరిశీలిస్తున్నారని తెలిపారు. దాని బిఆర్ఎస్ రాజకీయ లబ్ధి పొందిందని విమర్శించారు. కెటిఆర్ ఎవరి తాటా ఎవరు తీస్తారో ముందు ముందు తెలుస్తుందని, తమ దాకా అవసరం లేదు ప్రజలే మీ తాటతీస్తారని హెచ్చరించారు.మాట మాట్లాడే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలన్నారు. తుక్కుగూడలో జరగనున్న కాంగ్రెస్ జనజాతర సభ ప్రాంగణంలో ఏర్పాట్లను బుధవారం నాడు మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటిలు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ట్యాపింగ్ వ్యవహారంపై మంత్రుల ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోందన్నారు. అంతకుముందు హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అందరి ఫోన్లను ట్యాప్ చేశారని, జర్నలిస్టుల ఫోన్‌లు కూడా ట్యాప్ అయ్యాయని, ఈ వ్యవహారంలోని నిందితులందరూ బయటకు వస్తారని స్పష్టం చేశారు.ట్యాపింగ్ వ్యవహారంపై వేగంగా విచారణ జరుగుతోందని తెలిపారు. ఈ నెల 6న జరిగే కాంగ్రెస్ జనజాతర సభను జయప్రదం చేయాలని ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మన్మోహన్‌సింగ్‌కు వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

ఓడిపోయారు. 1998 నుంచి 2004 వరకు రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్.. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా సేవలు అందించారు. ఆ సమయంలో కూడా ఆయన రాజ్యసభ నుంచే పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగారు. వాస్తవానికి అస్సాం నుండి రాజ్యసభ సభ్యుడిగా ఆయన పదవీకాలం 2019 జూన్ 14 న ముగిసింది. కానీ సిట్టింగ్ బిజెపి సభ్యుడు మదన్ లాల్ సైనీ మరణం తరువాత 2019 ఆగస్టు 19న జరిగిన ఉప ఎన్నికలో రాజస్థాన్ నుండి మన్మోహన్ సింగ్ ఎగువ సభకు తిరిగి ఎన్నికయ్యారు. ఆ పదవీకాలం బుధవారంతో ముగిసింది. రాజకీయాల నుంచి శాశ్వతంగా దూరమవుతున్న మన్మోహన్ సింగ్ అందించిన సేవలను కాంగ్రెస్ పార్టీ గుర్తుచేసుకుంది.

## నాకు సంబంధంలేదు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది ఇప్పుడున్న అధికారులేనని చెప్పారు. 2011లో కిరణ్ కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆంధ్ర సిఎం, తెలంగాణ ఎంఎల్ఎల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని ఇప్పుడున్న కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంఎల్ఎలు గడ్డం వివేక్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్వయంగా చెప్పారని తెలిపారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి ఫోన్ ట్యాపింగ్ మీద ఆధారాలు తిస్తే ఎవరి బొక్కలు ఏంటో తెలుస్తాయన్నారు.

### ఖచ్చితంగా కోర్టుకు వెళతాం

ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలో చేరి మళ్లీ పోటీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని కెటిఆర్ చెప్పారు. పార్టీ మారిన కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై కచ్చితంగా కోర్టుకు వెళ్తామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్, ఖైరతాబాద్ నియోజకవర్గాలలో ఉపఎన్నికలు ఖాయమన్నారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా ఇదే విషయం మాట్లాడారని కెటిఆర్ చెప్పారు.

### ఫోన్‌ట్యాపింగ్‌పై కాదు.. వాటర్ ట్యాప్‌లపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

తెలంగాణలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో ప్రజల గొంతు ఎండి మంచినీళ్లు మహాప్రభో అని అంటున్నారని, చుక్క నీటికోసం అల్లాడుతున్నారని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్‌పై కాకుండా వాటర్ ట్యాప్‌లపై ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలు బిందెలు పట్టుకుని తిరగాల్సిన పరిస్థితి నెలకొందని, రాజకీయ కుట్రతో ప్రజల కనీస అవసరమైన తాగునీళ్లు ఇవ్వకుండా చేశారని విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ పాలనలో నీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి తలెత్తలేదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్‌లో నేడు ట్యాంకర్ల దందా జోరుగా సాగుతున్నదని విమర్శించారు. మిషన్ భగీరథను సక్రమంగా నిర్వహించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని చెప్పారు. తాగునీళ్లు లేక ప్రజలు, సాగునీళ్లందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇది ప్రకృతి ప్రకోపం వల్ల వచ్చిన కరువు కాదని, అసమర్థ కాంగ్రెస్ వల్ల వచ్చిన కరువని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ నాయకుల చేరికల కోసం కాంగ్రెస్ పార్టీ గేట్లు ఎత్తడం కాదని, రైతులకు అవసరమైన సాగదు నీటి కోసం సాగునీటి ప్రాజెక్టుల గేట్లు ఎత్తండని ముఖ్యమంత్రికి ఆయన సూచించారు. ఈ ప్రభుత్వానికి ధన వనరులను ఢిల్లీకి తరలిస్తున్న శ్రద్ధ జనవనరులను తరలించడంపై లేదని కెటిఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో మళ్లీ ఇన్వర్టర్లు, జనరేటర్లు వచ్చాయన్నారు. కాళేశ్వరంపై నోటికొచ్చినట్లు విష్రపచారం చేశారని, కెటిఆర్ జనగామ, సూర్యాపేట వెళ్లగానే అదే కాళేశ్వరం నుంచి జలాలను విడుదల చేశారని కెటిఆర్ చెప్పారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి, మేడిగడ్డ మరమ్మతులు చేస్తే రైతులకు ఈ దుస్థితి ఉండేదా అని కెటిఆర్ ప్రశ్నించారు. పంటలు పండితే బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కాంగ్రెస్ సాగు నీళ్ల వ్వడం లేదని ఆరోపించారు. తాము అధికారం నుంచి దిగిపోయేనాటికి ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీళ్లున్నాయని చెప్పారు. ప్రజల నుంచి ముక్కు పిండేలా బిల్లులు వసూలు చేయరాదని, ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 218 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారి వివరాలు ముఖ్యమంత్రికి అందిస్తామన్నారు.

## కాంగ్రెస్ 'జనజాతర'

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్లు అందజేస్తోంది. పదేళ్ల నిర్బంధ పాలన తర్వాత ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. ఫలితంగా రాష్ట్రంలోని మహిళలు, యువత, రైతులతో పాటు అన్ని వర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై సానుకూల స్పందన వెల్లువెత్తుతోంది. ఈ నేపథ్యంలో జనజాతర సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలిరావడానికి సిద్ధమవుతున్నారు. ప్రజల స్పందన ఆధారంగా కనీసం పది లక్షల మంది జనజాతరకు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికే తుక్కుగూడ జన జాతర సభ ప్రాంగణాన్నిసందర్శించి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎంత పెద్ద మొత్తంలో ప్రజలు సభకు తరలివచ్చినా ఎటువంటి లోటుపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

**తుక్కుగూడనే ఎందుకు..?** శాసనసభ ఎన్నికలకు తుక్కుగూడ నుంచే రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్‌కమిటీ సమరశంఖం పూరించింది. తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబరు 17న తుక్కుగూడలో విజయభేరి పేరుతో భారీ బహిరంగసభ నిర్వహించింది. విజయభేరి వేదిక మీద నుంచే సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంతో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నేపథ్యంలో తమకు కలిసివచ్చిన తుక్కుగూడ నుంచే లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. తెలంగాణ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల హామీ ప్రజల్లోకి దూసుకెళ్లినట్లుగానే లోక్‌సభ ఎన్నికలకు ఇచ్చే 5 గ్యారెంటీలు దేశంలోని అన్ని మూలలకు, అన్నివర్గాల్లోకి వెళుతాయని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం బలంగా నమ్ముతోంది.

### నాటి మాటలే పునరావృతమవుతాయా...?

తుక్కుగూడ వేదికగా నిర్వహించిన విజయభేరి సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని కుండబద్దలు కొట్టి చెప్పారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి ప్రజలంతా ఆహ్వానితులేనని ప్రకటించారు. అవే మాటలను ఆయన ఎన్నికల ప్రచారంలో పదే పదే పునరుద్ఘాటించారు. రేవంత్‌రెడ్డి చెప్పినట్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. డిసెంబరు 9వ తేదీకి రెండు రోజులు ముందే ఏడో తేదీన రేవంత్‌రెడ్డి నాయకత్వంలో లక్షలాది మంది ప్రజల సమక్షంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి తుక్కుగూడ వేదికగానే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఢిల్లీ రాంలీలా మైదాన్‌లో లక్షలాది ప్రజల సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని, జూన్ 9న ఎర్రకోటపై జెండా ఎగురవేస్తామని ప్రకటించారు. శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి చెప్పిన ప్రతి మాట ప్రజల్లో బలమైన ముద్ర వేయడంతో పాటు నిజమవడంతో ఇప్పుడు ఆయన చేస్తున్న ప్రకటనలపై ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తున్నాయి.

## అన్నీ రాజా నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

తరలి వచ్చారు. సంప్రదాయ మేళ తాళలు, నృత్యాలతో కార్యకర్తలు పెద్ద ఎత్తున సందడి చేశారు. ఎర్ర టోపీలు, ఎర్రటి గొడుగులను ధరించి వారంతా ముందుకు సాగారు. ఎల్‌డిఎఫ్ కూటమి భాగస్వాములు పెద్ద సంఖ్యలో రోడ్ షోలో పాల్గొన్నారు. అన్నీ రాజా కు మద్దతుగా నినాదాలు చేశారు. అనంతరం వయనాడ్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారికి అన్నీ రాజా నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు సమయంలో ఆమెతో పాటు రాజ్యసభ సభ్యులు పి.సందోష్ కుమార్ కూడా ఉన్నారు. అన్నీ రాజా జాతీయ స్థాయిలో పేరొందిన మహిళా నాయకురాలు. కేరళ రాష్ట్రంలో విద్యార్థి నాయకురాలిగా అంచెలంచెలుగా ఎదిగారు. జాతీయ స్థాయి మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

### విజయంపై అన్నీ రాజా ధీమా

నామినేషన్ దాఖలుకు ముందు ఎఎన్ఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నీ రాజా మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై పోటీ విషయంలో తానేమి ఇబ్బంది పడడం లేదని స్పష్టం చేశారు. నెల రోజులుగా వయనాడ్ ప్రజలతో మమేకమై ప్రచారం చేస్తున్నానని, వారికి జాతీయ అంశాలపై సిపిఐ వైఖరి గురించి వివరిస్తున్నానని తెలిపారు. వామపక్ష అభ్యర్థిగా తాను ఈ నియోజకవర్గం నుండి గెలిచేందుకే పోటీ చేస్తున్నానని చెప్పారు. ప్రజలను కలిసినప్పుడు జాతీయ అంశాలను , ఫాసిజం జడలు విప్పుతున్న తీరును, బిజెపి, సంఘ్ పరివార్ ఆకృత్యాలను వివరిస్తున్నామని, ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రజలపై తమకు విశ్వాసం ఉన్నదని, ప్రజలను కలుస్తున్న తరువాత ఇక్కడ గెలుస్తామని నమ్మకం ఉన్నదన్నారు. వయనాడ్ ప్రజలు పూర్తి నిరాశతో ఉన్నారని, నియోజకవర్గం గురించి పట్టించుకోలేదని, గడిచిన ఐదేళ్ళలో సిట్టింగ్ ఎంపి ఒక్కసారి కూడా వయనాడ్ అనే నాలుగు అక్షరాలను పార్లమెంటులో ప్రస్తావించలేదన్నారు. తాను ప్రజలను కలుస్తున్నప్పుడు, గతంలో తామేమి ఆ గుర్తుకు ఓటెయ్యలేదని, ఆయన గెలిస్తే ప్రధాని అవుతారని అన్నందుకే అప్పుడు ఓటేసామని చెబుతున్నారని అన్నా రు. ఇక్కడ మానవ – పశువుల (హ్యూమన్ ఎనిమల్) సమస్య, రాత్రి ప్రయాణం , వ్యవసాయ సంక్షోభం మూడు ప్రధానమైన అంశాలని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి వీటికి పరిష్కారం లభించాల్సిన అవసరం ఉన్నదని అన్నీ రాజా పేర్కొన్నారు. తన స్వంత ఊరుకు వయనాడ్ ఎంతో దగ్గర అని, ఇక్కడ సమస్యలు తనకు తెలుసునని, స్వయంగా తన కుటుంబసభ్యులు కూడా వాటిని ఎదుర్కొంటున్నారని అనీ రాజా వివరించారు.

### నామినేషన్ దాఖలు చేసిన రాహుల్ గాంధీ

నామినేషన్‌లకు చివరి రోజు కావడంతో సిట్టింగ్ ఎంపి రాహుల్ గాంధీ సైతం బుధవారమే వయనాడ్ నుండి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసే సమయంలో ఆయన సోదరి ప్రియాంక గాంధీ, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ఉన్నారు. అంతకు ముందు రాహుల్‌గాంధీ ఉదయం హెలికాప్టర్‌లో వయనాడ్‌కు చేరుకున్నారు. కాల్పెట్ట నుండి సివిల్ స్టేషన్ వరకు రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో ప్రజలను ఉద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడుతూ అన్ని అంశాలపై తాను వయనాడ్ ప్రజల వెంటే ఉన్నానని చెప్పారు. కాగా, వయనాడ్‌లో ఎల్‌డిఎఫ్ తరుపున సిపిఐ జాతీయ నాయకురాలు అన్నీ రాజా పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిపైనే రాహుల్‌గాంధీ గెలిచారు. ఈ నియోజకవర్గం నుండి బిజెపి తరుపున ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె.సురేంద్రన్ బరిలో ఉన్నారు. వయనాడ్ స్థానానికి ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది.



## బాధితులకు మెరుగైన సేవలు అందించేదుకు సైబర్ వారియర్స్

### జిల్లా ఎస్పి జానకి షర్మిల



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, అదనపు డిజిపి శిఖా గోయల్ ఆదేశాల మేరకు ఫోన్స్, సిమ్స్ పంపిణీ. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డెరెక్టర్, అదనపు డిజిపి శిఖా గోయల్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పోలీసు స్టేషన్‌లలో సైబర్ వారియర్స్‌ను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక ఫోన్స్, సిమ్స్ అందించడం జరుగుతుంది అన్నారు. సైబర్ నేరాలకు గురైన వ్యక్తులు 1930కి కాల్ చేసి గాని, ఎన్సిఆర్పి పోర్టల్ ద్వారా గాని ఫిర్యాదు నమోదు చేసుకున్న అనంతరం వారి యొక్క అప్లికేషన్ స్టేటస్‌ను తెలుసుకోవడానికి తిరిగి 1930 కాల్ చేసిన వెంబడే తమ ఏరియాలో గల సైబర్ వారియర్‌కు సులువుగా ఫోన్ కనెక్ట్ అయి తమ అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవడానికి వీలుంటుందని అన్నారు. జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాల్ని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ సైబర్ సెల్ ఇంచార్జ్ డిఎస్పి శివభాస్కర్, ఇన్పెక్టర్ వెంకట రమణ,అ న్ని పోలీస్ స్టేషన్‌ల సైబర్ వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

### మాజీ ఎంఎల్‌ఎ చెన్నమనేని రమేష్ బాబు



**ప్రజాపక్షం/వేములవాడ:** హన్మాజి పేట నక్కవాగుపై రూ.11.50 కోట్లతో నిర్మాణం అవుతున్న హై లెవల్ బ్రిడ్జి ఎంఎల్‌ఎ చెన్నమనేని రమేష్ సందర్శించారు. బుధవారం వేములవాడ మాజీ ఎంఎల్‌ఎ చెన్నమనేని రమేష్ కృషితో గత ప్రభుత్వంలో నియోజకవర్గానికి ప్రధానమైన బ్రిడ్జి నిర్మాణానికి రూ.12 కోట్లతో మంజూరు కాబడిన హనుమాజీపేట వద్ద నక్కవాగుపై నిర్మించే హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. వేములవాడ రూరల్ మండలం, కొనారావు పేట మండలం, నిజామాబాద్ జిల్లా గ్రామాలు నుండి వర్షాకాలంలో వేములవాడ రావడానికి వరదల దృష్ట్యా ప్రధానమైన ఆర్ అండ్ బి రహదారిలో నక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని చెన్నమనేని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వినతి ప్రకారం జిఓఆర్‌టి 291, తేదీ 21/06/2023న గత ప్రభుత్వం రూ.11.55 కోట్లు మంజూరీ చేసింది. నిధులు మంజూరీ చేయించినందుకు గ్రామస్థులు చెన్నమనేని రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరక్టర్ ఆకుల దేవరాజం, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, పిట్టల వెంకటేష్, సుమన్, మాజీ ఎంపిటిసిలు అంజయ్య, సంతోష్, పార్టీ సీనియర్ నాయకులు లచ్చి రెడ్డి, సోషల్ మీడియా సభులు పసుల అంజి, నరేష్, నాగాయపల్లి నరేష్, వంశీ రెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మంత్రికి వినతి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని బుధవారం మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారందరికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి, దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షుడు బాదె రాము, సీనియర్ జర్నలిస్టు జయవరపు నరేందర్, అలుగూరి హరినాథ్, ఆవుల మల్లిఖార్జున్, లంకెల దశరథరెడ్డి, మేకపోతుల వెంకటేశ్వర్లు, షేక్ శంషుద్దీన్, పల్లపు శ్రీనివాస్, గంధం రాము, చలిగంటి నాగరాజు పాల్గొన్నారు.

**వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఉత్తమ్**

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు పెద్ద కుమార్తె, నూతన వధూవరులు కోల ఉదయభాను పోటు ఉపేందర్ లను ఆశీర్వదించి బహుమతిని అందచేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ రూమ్‌ల పరిశీలన



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్:** ఎన్నికల విధులను అధికారులు నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ రూమ్ ఏర్పాట్ల పనులను జిల్లా కేంద్రంలోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో ఆయన బుధవారం పరిశీలించారు.ఎన్నికలు,కౌంటింగ్ సంభందించిన పలు సలహాలు, సూచనలు చేసారు.పంచాయితీరాజ్ భువనగిరి డివిజన్ ఇంజనీరు గిరిధర్, సర్వే ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టరు మధుసూదన్ లతో పాటుగా పలువురు అధికారులు ఉన్నారు.

## నకిలీ వీసాలు ఇచ్చిన వ్యక్తి అరెస్ట్



**ప్రజాపక్షం/మెట్ పల్లి :** గల్ఫ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మోసలకు పాల్పడిన ఘటనలో పోలీస్‌లు నిందితున్ని అరెస్ట్ చేశారు. మెట్ పల్లి సీఐ నవీన్ తెలిపిన వివరాల ప్రకారం పలు జిల్లాలోని కోందరికి వీసాలు ఇస్తానని మోసానికి పాల్పడిన కేరళ రాష్ట్రంలోని కోడికడ్ జిల్లాకు చెందిన మహ్మద్ హనిఫ్‌ను అదుపులోకి తీసుకోని క్రైంనంబర్ 48, 51, 52, 67/2014 సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్ తరించినట్లు సిఐ నవీన్ తెలిపారు.

# పకడ్బందీగా మొదటిదశ ఇవిఎం ర్యాండమైజేషన్

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** లోక్ సభ ఎన్నికలలో వినియోగించే ఇవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్‌లతో కలిసి ఇవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మొదటి దశ ఇవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో, రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందని, ఇవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ మొదటి దశలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లాలో ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించడం జరుగుతుందని, రెండవ దశలో ఇవిఎం యంత్రాలను రిటర్నింగ్ అధికారి పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపు చేస్తారని, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు ప్రస్తుతం ఇవిఎం యంత్రాలను కేటాయించడం జరుగుతుందని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు అందించారు, ఇవిఎంలు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్ రూంకు తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, హనుమా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఏ. శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఇడిఎం కవిత, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం



**ప్రజాపక్షం /సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలోని ఇటికలపాడు గ్రామ శివారు పంట చేనులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఇటికలపాడు గ్రామ నివాసి అయినా మేకల కాపరి పురుషోత్తం తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజున వృత్తి రీత్య మేకలను తీసుకొని అడవిలోకి వెళ్లి వస్తున్న క్రమంలో గ్రామ శివారులోని పత్తి చేనులో గుర్తు తెలియని మృతదేహాన్ని చూసి గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మేకల కాపరి ఇచ్చిన సమచారం ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** వేసవిలో త్రాగునీరు అందించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ మున్సిపాలిటి పరిధిలో గల దస్నాపూర్ గ్రామంలోని లక్షా 50 వేల లీటర్ల కెపాసిటి గల వాటర్ ట్యాంకును అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి సందర్శించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామంలోని ఒఎస్ హెచ్‌ఆర్ ట్యాంకును ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలియజేశారు. లేదంటే వ్యాధులు ప్రబలే అవకాశ ముందని హెచ్చరించారు. అలాగే పరిసర ప్రాంతాలను నిత్యం క్లోరినేషన్ చేయాలని అన్నారు. గ్రామంలో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా త్రాగునీరు అందించాలని, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమగు చోట పనికిరాని బోర్లను మరమ్మత్తులు చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామ ప్రజలతో ముచ్చటించారు. గ్రామ సమస్యలపై ఆరా తీశారు. త్రాగునీటి సమస్య ఏ మాత్రం ఉన్నా అధికారులకు తెలియజేయవచ్చునని తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా తగు జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎఇ శైలేందర్, గ్రిడ్ ఎఇ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా చూడాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపిడిఒ లలిత తెలిపారు. బుధవారం ముత్తారం కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీతోపాటు వివిధ శాఖల అధికారులతో ఎంపిడిఒ లలిత త్రాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బంది కాకుండా ఉండేందుకు గ్రామాల్లో నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి వాటి పరిష్కారాలకు మార్గం చూపాలన్నారు. గ్రామాలలోని బోరు మోటర్లు, పైప్ లైన్‌లు మరమ్మత్తులు ఉంటే తక్షణమే చేయించాలన్నారు. అలాగే మిషన్ భగీరథ నీటి సరఫరా, పైప్ లైన్‌లు పనితీరుపై పర్యవేక్షించాలని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపిఒ వేణుమాధవ్, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ ప్రణవ్, ఎపిఒ దయమని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు అమరేందర్ రావు, అంగన్వాడి సూపర్వైజర్, ఎంఇఒ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తోపాటు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### డిఎస్‌పి కరుణాకర్



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్ అన్నారు. బుధవారం కొమురంభీం జిల్లా ఎస్పి కె. సురేష్ కుమార్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ మండలంలోని చింతగూడ, కోయావాగు, ఈస్గాం గ్రామాలలో సిఆర్‌పిఎఫ్ భద్రత బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. చింతగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద నుండి సిఆర్‌పిఎఫ్ భద్రత బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను కాగజ్‌నగర్ డిఎస్‌పి కరుణాకర్ జెండా ఊపి ప్రారంభించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుండి గ్రామంలోని పలు వీధుల గుండా కోయావాగులోని అంబేడ్కర్ చౌరస్తా మీదుగా కోయావాగు బ్రిడ్జి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా డిఎస్‌పి కరుణాకర్ మాట్లాడుతూ ఫెమిలైజేషన్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా ఈ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలంతా శాంతియుతంగా, సామరస్యంగా ఉండేందుకు మార్చ్ నిర్వహించామని అన్నారు. త్వరలో పార్లమెంటరీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి వర్గ భేదాలు అల్లర్లు లేకుండా ఉండేందుకు జిల్లాలో ఆయాచోట్ల అవగాహన సదస్సులు, కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాగజ్‌నగర్ రూరల్ సిఐ అల్లం.రాంబాబు మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా, సామరస్యంగా ఉండేందుకే ఈ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డిఎస్‌పి కరుణాకర్‌తో పాటు సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాకేష్ కుమార్, సిఆర్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ సంతోష్ కుమార్, కాగజ్‌నగర్ రూరల్ సిఐ అల్లం రాంబాబు, ఈస్గాం ఎస్ఐ రామన్ కుమార్ పాల్గొన్నారు.

# లక్ష్యసాధనలో సూపర్‌వైజర్ల పాత్ర కీలకం

### ఒసిపి 1 ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ



**ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ :** సింగరేణి కంపెనీని అగ్రస్థానంలో నిలిపేందుకు కీలకపాత్రను పోషిస్తూ, కార్మికులను చైతన్యపరిచి, ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు తోడ్పాటుగా నిలవాలని ఒసిపి.1 ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ సూపర్వైజర్లకు సూచించారు. బుధవారం ప్రాజెక్టు కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సూపర్వైజర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికులతో పాటు సూపర్వైజర్లదికూడా అత్యంత కీలకమైన పాత్ర ఆని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ, సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని కోరారు. నేటి పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, అందుకు ప్రతి అధికారి, సూపర్వైజర్, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులను కూలకషంగా వివరించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని సూపర్వైజర్లను కోరారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్, సే ఫ్టీ ఆఫీసర్ అందె కోటయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, ప్రాజెక్టు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి



### జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సైబర్ నేరాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణను పొంది సైబర్ వారియర్స్‌గా నియమింపబడిన సిబ్బందికి ఫోన్లు మరియు సిమ్ కార్డులను బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేషిన జిల్లా ఎస్పి. అనంతరం ఎస్పి మాట్లాడారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 13 మందిని నియమించడం జరిగిందని, సైబర్ వారియర్స్‌గా శిక్షణ పొంది పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందని తెలియజేసారు. సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930కి కాల్ చేయడం గానీ, ఎన్‌సిఆర్‌పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ చేయాలన్నారు. బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని తెలియజేశారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకే సైబర్ వారియర్స్‌ను పోలీస్ శాఖ తరపున ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించడం జరిగిందని, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో నియమింపబడిన సైబర్ వారియర్ ద్వారా తమ అప్లికేషన్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, కావున జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# ఇసుక కాంట్రాక్టు రద్దు చేయాలి

### గ్రామస్తుల ఆందోళన



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** భూగర్భ జలాలు అడుగట్టిపోతున్న ఈ తరుణంలో ఇసుక తరలింపు చేయడంతో మరింత గడ్డుకాలం ఎదురయ్యే అవకాశం ఉందని వెంటనే ఇసుక కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలంటూ బుధవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గట్టుపల్లి గ్రామంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మైనింగ్ అధికారులు , తహసీల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గ్రామంలో ఇసుక రీచ్ ద్వారా వేలాదిగా లారీలతో ఇసుకను తరలించడంతో తమ భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని వెంటనే ఇసుక రించుకు ఇచ్చిన పర్మిషన్ వెనక్కి తీసుకోవాలని ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సంఘటన స్థలానికి మైనింగ్ ఎడి శ్రీనివాస్, సుల్తానాబాద్ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రవణ్ కుమార్‌లు చేరుకొని పరిస్థితిని సమీక్షించి ఇసుక డంపింగ్ చేయవద్దని సదరు కాంట్రాక్టర్‌తో అన్నారు. జిల్లా కలెక్టర్‌కు నివేదిక రెండు రోజుల్లో అందజేస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గత మార్చిలోనే ఇసుక టెండర్ల కాంట్రాక్ట్ అయిపోయిందని, తిరిగి ఇసుకను డంపు చేసుకుంటున్నారని, మానేరు వాగులో ఇసుక తీయడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, ప్రస్తుత ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ఎలాంటి తవ్వకాలకు అనుమతులు ఇవ్వవద్దని కోరుతున్నామని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, పెద్దపల్లి ఎంఎల్‌ఎ విజయ రమణారావును కలిసి విషయాన్ని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శీలం శంకర్, మాజీ సర్పంచులు దన్నాయక దామోదర్ రావు నల్లవెల్లి రాజ మొగిలి, కోడి కనకయ్య, నాయకులు , యువకులు తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారెంటీలు కాదు... ఆరువందల అబద్ధాలు

### జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్‌వి ఆరు గ్యారెంటీలు కావని అరు వందల అబద్దాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ హామీల ను నెరవేర్చడంలో విఫలం అయ్యారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును చిన్న చేసి ప్రాజెక్టునే బదనాం చేయాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆయన తెలిపారు. ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ కుం గితే ప్రాజెక్టు పనికి రాదని మాట్లాడటం అవివేకమన్నారు. పూర్వం గ్రామాల్లో చెరువు కట్ట, తూము, మత్తడికి గండి పడితే ఇసుక సంచులు వేసి కాపాడుకున్నామని,అదే రీతిలో ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ కుంగిపోతే తాత్కాలిక మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాల్సి ఉండగా ప్రాజెక్టు పనికి రాదంటూ నీళ్లు లేకుండా చేసి రైతులను ఆగం చేస్తున్నారని అన్నారు. మంచి పాలన అందిస్తారని ఎంతో ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అధికారం ఇస్తే రైతులను అరిగోసపెడుతాండ్లని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు ఇవ్వకుండా ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయకుండా రైతుబంధు సకాలంలో ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి రైతులను ఆగం చేస్తున్నారని ఆయన వాపోయారు. డిసెంబర్ మాసంలో ఇవ్వాల్సిన రైతు బంధు నేటికి పూర్తిస్థాయిలో ఇవ్వలేదని, ఎన్ని ఎకరాలకు ఇస్తారో స్పష్టత ఇవ్వడం లేదన్నారు. పంటలకు సాగునీరు ఇవ్వకుండా రైతు బంధు పైసలు వేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. సాగునీరు ఇవ్వకుండా పంటలు ఎండబెట్టి రైతులకు నష్టం చేసిన పాలకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖ అధికారులు,పిఎసీఎస్,డిసిఎంఎస్, ఐకేపి సంఘాలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని సూచించారు.జిల్లాలో రేపటి నుండి 125 కేంద్రాలలో కొనుగోళ్లను ప్రారంభించాలని, తేమశాతం 17లోపు ఉండాలని ఆదేశించారు.వేసవికాలం నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కేంద్రాలలో త్రాగునీరు, టెంట్ వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ప్రతిరైతు ఆధార్, బ్యాంకు, పట్టా పాస్ బుక్ తీసుకు రావాలని అన్నారు. కేంద్రాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని,ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార,డిఆర్డివో విజయలక్ష్మి ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు శ్రీకళ,నందిత,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్,అధికారులు,మహిళా సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా పరిశీలన

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**ప్రజాపక్షం/వేములపల్లి :** ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా కై నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమకాలువ ద్వారా తాగునీటిని విడుదల చేయగా, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన బుధవారం రాత్రి వేములపల్లి వద్ద నీటి సరఫరాను పరిశీలించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీరు నాగేశ్వరరావు ద్వారా నీటి సరఫరా వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ ద్వారా ఖమ్మం జిల్లా ప్రజలకు మిషన్ భగీరథ తాగునీటిని అందించడంతోపాటు, సూర్యాపేట జిల్లాలోని కొంత భాగానికి తాగునీటిని సరఫరా చేసేందుకు గాను, మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా 5000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయటం జరిగిందని,ఎస్ఈ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం వేములపల్లి 58 వ కిలోమీటర్ వద్ద 3800 క్యూసెక్కుల నీటి సరఫరా ఉందని, గురువారం వరకు జిల్లా సరిహద్దు 72 వ కిలోమీటర్ వద్ద ఇది 4800 క్యూసెక్కులకు చేరుకుంటుందని, సూర్యాపేట జిల్లా ఇంజనీరింగ్ అధికారులు నీటి సరఫరాను ఇలాగేకొనసాగించినట్లయితే పాలేరు రిజర్వాయర్ కు పూర్తిస్థాయిలో నీరు చేరుకుంటుందని ఆయన వివరించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణ చందర్,ఇరిగేషన్ ,ట్రాన్స్ కో అధికారులు,మండల అధికారులు ఉన్నారు .

## తాగు నీటి ఎద్దడిపై సమీక్షా సమావేశం

**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలనీ మండల ప్రత్యేక అధికారి పుల్లయ్య స్థానిక అధికా రులకు ఆదేశించారు. మండలంలోని దాబా (కే) గ్రామ పంచా యతీ పరిధిలోని బాదిగూడ గ్రామంలో స్థానిక అధికారులలో కలిసి ఆయన సందర్శించారు. గ్రామంలోని చేతి పంపులు, మిషన్ భగీరథ ట్యాంక్ ను పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపిపి కార్యాలయంలో తాగు నీటి ఎద్దడిపై యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తాగు నీటి సమస్య ఉన్నదని ఎవరు ఫోన్ చేసినా వెంటనే స్పందించి పరిష్కరించాలనీ పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఎఇలు తాగు నీటి ఎద్దడి లేకుండా సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు తాగునీటి వృథాపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్లు, చేతి పంపుల మరమ్మతులు చేపట్టాలనీ సూచించారు. ప్రభుత్వ ఆదే శాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం సమన్వ యంతో పని చేయాలనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఒ లక్ష్మ ణ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జైపాల్, ఇజిఎస్ ఎపిఒ నరరేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్టు కార్మికుల వేతనాలు

ఎఐటియుసి డిమాండ్



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను నిత్యావసర వస్తువుల ధరలను పరిగణలోకి తీసుకొని పెంచాలని ఎఐటి యుసి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు దొడ్డిపట్ల రవీం దర్ అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ప్రాంతంలోని సిహెచ్‌పిలో ఏర్పా టు చేసిన ద్వార సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరా లకు ఒకసారి సవరించవలసిన కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలను 2012 వ సంవత్సరం నుండి సవరించడం లేదని, ఫలితంగా 10 సంవత్స రాల నుండి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల పెరుగుదలకు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ చేసిన అనేక పోరాటాల ఫలితంగా 2021 జూన్ లో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 22ను తీసుకువచ్చిందని, కానీ దానిని గెజిట్ చేయకుండా కార్మికులకు ద్రోహం చేసిందని మండిపడ్డారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 22 కు బదులు జీవో నెంబర్ 94 తీసు కువచ్చిందని తప్పు పట్టారు. వెంటనే జీవో నెంబర్ 94 ను రద్దుచేసి జీవో నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులందరికీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేసవి కాలంలో ఎండలు తీవ్రతరమైనందున కార్మికులకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున సర్ఫేస్ లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులందరికి ఒఆ ర్‌ఎస్, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయాలని యాజమాన్యాన్ని కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్య దర్శి బూర వీరేశం, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు రాచర్ల చంద్రమో హన్, ఖాతరాజు, ప్రభాకర్, సహాయ కార్యదర్శి చారి, కోశాధికారి పల్లె సత్యనారాయణ, కోమల తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని అధిగమించిన కార్మికులు, ఉద్యోగులకు ప్రోత్సాహకాలివ్వాలి

ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రవీందర్ డిమాండ్



ప్రజాపక్షం/మైటింక్షయిన్ కాలనీ : ఏడేళ్ల తర్వాత నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం అధిగమించిన సింగరేణి ఉద్యోగులు అభినందనీయులను సింగ రేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బ్రాంచ్.2 కార్యదర్శి జిగురు రవీందర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ 2023–24 ఆర్థిక సంవత్సరంలో రామ గుండం 2 ఏరియాలో కార్మికులు నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమిస్తూ బొగ్గు ఉత్పత్తి సాధించడంలో భాగస్వాములైన అన్ని తరగతుల సింగరేణి ఉద్యో గులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారంలో సహకరించాలని కోరారు. సింగరేణిలోని అన్నివిభాగాలలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశా రు. సమావేశంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, బ్రాంచ్ ఉపా ధ్యక్షులు బి.అన్నారావు, అన్నారావు, ఎజ్జే రాజయ్య, ఎం.మహేందర్, జి. వెంకటేష్, దేవేందర్‌సింగ్, కె.సతీష్, డి.వెంకటేష్ పాల్గొన్నారు.

## 'ఉపాధి' పెండింగ్ బిల్లులివ్వండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



ప్రజాపక్షం/నారాయణపేట ప్రతినిధి : ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు ఇవ్వాలని శనివారం జరుగు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. ముస్తాపేట్ ఉపాధి హామీలో ఒండ్రు మట్టి పని చేస్తున్న కూలీలతో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య మాట్లాడుతూ గత ఆరు వారాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీ డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీల కొలతలకు సంబంధం లేకుండా రూ.600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో నీడ కోసం ప్రభుత్వం టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లాలప్ప, భీంషన్, అంజప్ప, గోవింద్ , బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పార్కులు అభివృద్ధి చేయండి



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సింగరేణి కాలనీలలో పార్కులను అభివృద్ధి చేయాలని బుధవారం ఆర్జీ వన్ జనరల్ మేనేజర్‌కు ఎఐ టియుసి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా గుర్తింపు సంఘం ఎఐటి యుసి ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ మాట్లాడుతూ ఆర్జీవన్ ఏరియాలోని పవర్ హౌజ్ కాలనీ లో యాజమాన్యం పార్కును ఏర్పాటు చేసిందని కానీ గత కొన్ని సంవత్స రాలుగా నిర్వహణ చేపట్టడం లేదన్నారు. పార్క్ ఏర్పాటు చేసిన మొదట్లో ఆహ్లాదకరంగా వివిధ రకాల పూల మొక్కలు పెంచి కార్మిక కుటుంబాల ను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేసిందని, దానికి అనుగుణంగా పార్క్ నిర్వహణ పూర్తిస్థాయిలో నిర్వహించిందని, కానీ ఈ మధ్య పార్కు నిర్వా హణను యజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. మెయింటెనెన్స్ లేక, కనీస సౌకర్యాలు లేక సరదాగా కుటుంబ సభ్యులతో వచ్చే కార్మికులు పార్క్‌లో గడపలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. నడిచే ట్రాక్ పైన సిమెంట్ బిల్లలు లేకుండా మట్టితోనే ఉండడం ఇబ్బందికరంగా ఉందన్నారు. సింగ రేణి యాజమాన్యం దీనిపైన కచ్చితంగా దృష్టి సారించి పవర్ హౌజ్ కాలనీ పార్కు అభివృద్ధి చేసే విధంగా కార్మికులకు వారి కుటుంబ సభ్యు లకు, ప్రజలను ఆకర్షించి రప్పించే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. ఎందుకంటే ఇప్పుడున్న పరిస్థితులలో కార్మికులపై పెరుగుతున్న పని భారం, ఇతర ఒత్తిళ్ల వల్ల కాసేపు సేద తీరాడానికి, ప్రశాంతత కొరకు కుటుంబ సభ్యులతో వచ్చే వారికి ఈ పార్కులు నిరాశే మిగిల్చే పరిస్థితి దాపురించిందని, సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా పార్కుల పైన ప్రత్యేక దృష్టి సాధించి పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎఐటి యుసి బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు ఎం.సంపత్, ఎం.ఎ.గౌస్, శనగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించడమే సామాజిక శక్తుల కర్తవ్యం

డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించడమే సామాజిక శక్తుల కర్త వ్యమని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మారు పాక అనిల్‌కుమార్ అన్నారు. డిహెచ్‌పిఎస్ పెద్దపల్లి జిల్లా కార్యకర్తల సమావేశం స్థానిక భాస్కర్‌రావు భవన్ లో ఎర్రల రాజయ్య అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. సమావేశంలో హాజరైన అనిల్‌కుమార్ మాట్లా డుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో మనుస్మృతి శక్తు లకు..రాజ్యాంగ శక్తులకు మధ్య ప్రధాన పోటీ నెల కొందన్నారు. మనుస్మృతి వారసురాలుగా ఉన్న బిజెపిని ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని లౌకికవాదులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థ లను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు లేకుండా చేయాలని బిజెపి సర్కార్ యోచిస్తుందని, తద్వారా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందని విమర్శించారు. 2018 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అత్యాచార నిరోధక చట్టంను నీరు గార్చే కుట్రలు కుతంత్రాలు బిజెపి చేసిం దన్నారు. దానికి వ్యతిరేకంగా తీవ్రమైన ప్రతిఘటన రావడంతో తోకముడిచిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడల్లా రాజ్యాంగానికి ప్రమాదగంటికలు మోగు తాయని, మనుస్మృతి చాందస భావాలను దేశంలో పెంచి పోషిస్తూ రాజ్యాంగ రద్దుకు కుట్ర చేస్తుందన్నారు. విద్య, ఉపాధి, వైద్యం వంటి ప్రజల మౌలిక అవసరా లను మరుగున పెట్టి, మత ఉద్రిక్తతలు, అభద్రతల చుట్టూ దేశాన్ని నడిపిస్తుందన్నారు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఓ గిరిజన మహిళ కాబట్టే నూతన పార్లమెంటు భవనం, రామ మందిరం ప్రారంభానికి ఆమెను ఆహ్వానించలేదని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా పరిపాలించాల్సిన బిజెపి పాలకులు మనుస్మృతి అడు గుజాడల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. అట్టడుగు పేద లైన మాదిగలు ఎట్టి పరిస్థితులలో బిజెపికి ఓటు వేయొ ద్దన్నారు. బిజెపిని ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, రిజర్వేషన్లు పరిరక్షించుకోవడం దేశ సమైక్యతను చాటాలన్నారు. అనేక సామాజిక ప్రజా ఉద్యమాలకు విరోచిత వీర తెలంగాణ సాయుధ పోరా టానికి పురిటి గడ్డ అయిన తెలంగాణ గడ్డపైన మను వాద మతోన్మాదుల ఆటలను సాగనివ్వకుండా చూడా లన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కందుకూరి రాజారత్నం, మద్దెల దినేష్, ఆశాల రమ, శనిగరపు తిరుమల, బుద్ధుల రమేష్, నారపల్లి మానస్ కుమార్, జగదీశ్వర్, శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు



ప్రజాపక్షం/వాంకిడి : వన్యప్రాణుల సంరక్ష ణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు డిఎ ఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. బుధవారం మండలం లోని సర్కేపల్లి అడవుల్లో వన్య ప్రాణుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన సాసర్ పీట్లను ఆసిఫాబాద్ ఎఫ్ఆర్ఓ(రేంజర్) అప్పలకొండతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఉష్ణో గ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వన్య ప్రాణులకు నీటి ఎద్దడి తలెత్తకుండా సాసర్ పీట్ల నిర్వాహణ చేపడుతున్నట్లు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందితో నిత్యం పరిశీలిస్తూ అడవుల సంరక్షణలో భాగంగా ఫైర్ లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాలిన ఆకులను కుప్ప లుగా చేసి అధికారుల పర్యవేక్షణలో నిప్పంటించడం జరుగుతుంద న్నారు. పశువుల కాపర్లు, అటవీ తీర ప్రాంతాల ప్రజలు బీడీలు కాల్చి అడవుల్లో పడేయకూడదని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరు అటవీ సంరక్షణ ను బాధ్యతగా తీసుకుని సహకరించాలని, అడవుల్లో నిప్పంటుకుంటే సమాచారం అందించాలని డిఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్ కోరారు. ఆయన వెంట ఎఫ్ఎస్ఓ లక్ష్మణ్, బీట్ అధికారులు ఉన్నారు.

# మోడీ నియంతృత్వాన్ని అడ్డుకుందాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేని శంకర్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వా న్ని గద్దె దించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేని శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ నిర్మల్ జిల్లా కౌన్సిల్ సమావేశం సిపిఐ కార్యాలయంలో కె.రవి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరై శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గత పదే ళ్లలో దేశ ఆర్థిక వనరులను కార్పొరేట్, పెట్టుబడిదారులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నదన్నారు. హిందూత్వ వాదం పేరుతో ప్రజల మధ్య విద్వే షాలు సృష్టిస్తున్నారన్నారు. తమ మాట వినని వారిపై సీబీఐ, ఈడీ, ఐటీ లాంటి సంస్థలను ప్రయోగిస్తూ ప్రశ్నించే గొంతులు లేకుండా చేస్తున్నా రన్నారు. మరోవైపు దళితులు, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగాయన్నారు. బీజేపీ పాలనలో గడిచిన పదేళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజల జీవితాలపై పెనుభారం మోపారన్నారు. దేశంలో ప్రతిపక్షాలను ఎన్నికలలో పాల్గొనకుండా వారిని అరెస్టు చేయడం, వారి ఖాతాలను నిలుపు చేయడం మోడీ, అమిత్‌షాలు చేస్తు న్నారన్నారు. దేశంలో అల్లకల్లోలం సృష్టించడమే ఏజెండాగా, దేశ ప్రజలలో అనైక్యత పెంచుతూ వివిధ రకాల తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మత దురహంకారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మరోమారు బిజెపి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు నియతృత్వానికి వ్యతిరేకంగా, ప్రజల ఐక్యమత్యం కొరకు ఓటు వేసి బిజెపిని ఓడించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడుతూ కార్మిక హక్కులు కాలరాసిన బిజెపి ఏముఖంతో ఓట్లు అడుగుతారన్నారు. మేనెలలో ఎన్నికల అనంతరం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో పి.పద్మకుమారి, ఎల్.ఆర్.ఉపాలి, మసూద్ పాల్గొన్నారు.

# పాలేరు జలాశయానికి ఎన్ఎస్‌పి నీరు విడుదల

సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్

ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్): తాగునీటి ఎద్దడి నివారణకు పాలేరు జలాశయం నింపేందుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. బుధవారం పెన్‌పహాడ్ మండలంలోని ఎన్ అన్నారం బ్రిడ్జి వద్ద సాగర్ కాల్వను అదనపు ఎస్‌పి మేకల నాగేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తాగునీటితో పాటు ఇతర విని యోగాల కోసం 26 టిఎంసిల నీటి విడుదల చేసి 126 మంది సిబ్బందితో 24 గంటల పాటు పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం తాగునీటి కోసం మాత్రమే నీటిని విడుదల చేసిందని, రైతులు బోర్ల ద్వారా నీటిని విని యోగించవద్దన్నారు. పెన్‌పహాడ్ పరిసర ప్రాంతాల్లో బోర్ల వినియోగం చేయ కుండా బోర్లకు కరెంటు కనెక్షన్ తొలగించినట్లు చెప్పారు. సాగర్ నీటితో పాలేరు జలాశయం నిండితే జిల్లాలోని మరో మూడు నెలల పాటు 393 అవాసాలు, 192 గ్రామ పంచాయతీలకు, రెండు మున్సిపాలిటిలకు ఏలాంటి ఇబ్బందులు సమృద్ధిగా తాగునీరు అందించవచ్చని తెలిపారు. ఆయన వెంట ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.






సీజ్ చేసిన వాటికి రశీదులు అందించాలి

సూర్యాపేట కలెక్టరేట్ : లోకసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సీజ్ చేసిన వాటికి తప్పకుండా రశీదులు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు డిపాజిట్ లావాదేవీలు, బ్యాంక్ లావాదే వీలు రూ. 5లక్షల నుండి 10 లక్షల వరకు జరిగే వాటిపై ఘట్టి నిఘా ఉంచా లని అన్నారు. రోజు వారి నివేదికను ఎప్పటికప్పుడు అందించాలని సూచిం చారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రశీదు అంజేయాలని, బాధితులు ఇబ్బందులు పడకుండా ఆధారాలు చూపి తే అందజేయాలని సూచించారు. ఎక్సైజ్‌శాఖ టీమ్స్ అక్రమ మద్యం సిజింగ్ చేయుటకు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో మోడల్‌కోడ్‌ను పక డ్బందిగా అమలు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, జెడ్‌పి సిఇవో అప్పారావు, ఎక్సైజ్ పర్య వేక్షకులు లక్ష్మణ్ నాయక్, డిఎఫ్‌వో సతీష్ కుమార్, ఇన్‌కంటాక్స్ అధికారి, డిసివో పద్మ, లిడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, ఎన్నికల విభాగం పర్యవేక్ష కులు శ్రీనివాసరాజు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : వడ్డెరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కకు వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు గండికోట వెంక టస్వామి వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం మంత్రి సీతక్క నివాసంలో మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గండికోట వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కల మ్యానిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడిం చారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో 16 కులా లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాన్ని విస్మరించారన్నారు. కార్పొరే షన్‌పై అసంతృప్తి చెందిన వడ్డెర కులస్తులంతా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని 119మంది ఎంఎల్‌ఏలకు, మంత్రులకు వినతి పత్రాలు అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర జీవి తాలు మారుతాయని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా వడ్డెరులు అండగా ఉండి ఓట్లు వేసారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి గొల్లెన సారంగపాణి, జిల్లా గౌరవఅధ్యక్షులు ఆలకుంట రమేష్, వెంకటాపురం మండలాధ్యక్షుడు గొల్లన వెంకటేష్, నాయకులు గొల్లెన సంతోష్, గండికోట సిద్ధు, అల్లేపు రాజు, శ్రీకాంత్, రవి, సంపంగి సురేష్ పాల్గొన్నారు.



# కూలీలకు ఉపాధిహామీలో పనులు

అధికారులకు కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశం



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులను ఆదేశించారు. బుధవారం, బూర్గుడ గ్రామపం చాయితీ పరిధిలో జరుగుచున్న వరదనీటి కాలువ మళ్లింపు పనులను అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి కలెక్టర్ పరిశీ లించారు. కూలీలకు పనిచేసే ప్రదేశంలో కల్పిస్తున్న మౌలిక వసతులు టెంటు, మెడికల్ కిట్టు, తాగునీటి సౌకర్యం, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు వంటి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ మాస్టరోల్ రిజిష్టర్ల నిర్వహణ పరిశీల నతో పాటుగా, జాబ్ కార్డుల తనిఖీ, వాటి అప్డేట్ విధానాన్ని తెలుసుకుని పలు సూచనలు, సలహాలు చేశారు. ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న పనులకు తగిన డబ్బులు అందేవిధం గా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనుల డబ్బులు జనవరి మాసంలో అందాయని కూలీలు తెలుపగా.. మిగతావి తొంద రగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం మూలంగా తలకు స్కార్ఫ్‌లు ధరించడం, అలాగే ఎండ తీవ్రత ఎక్కువ కాకముందే పనులను సత్వరంగా పూర్తి చేసుకుని ఇంటికి చేరాలన్నారు. వంద రోజుల పనులు పూర్తయిన మహిళలకు ఊట్నూరులోని కుమ్రం భీం కాంప్లెక్సు లో కుట్టు శిక్షణ, బ్యూటీపార్లర్ శిక్షణ అందిస్తామని, ఆసక్తిగల మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. ఇది మహిళలకు ఉపాధి కల్పించే ఒక మంచి అవకాశం అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టర్ సురేందర్, మండలాభివృద్ధి అధికారి సురేందర్, ఎపివో చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శ కంగా నిర్వహించేందుకు అధికారులు, ఎన్ని కల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగా హన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరి షత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసై డింగ్ అధికారులు చేయాల్సిన విధులపై మాస్టర్ ట్రైనర్స్‌చే నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలె క్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా, అద నపు కలెక్టర్ పి శ్రీజ, సిహెచ్ మహేందర్ జిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ఈవిఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండా లని, మాక్‌పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పనితీరు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశా లపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచిం చారు. ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ప్రణాళికబద్ధంగా ఎన్నికలు నిర్వహించుట కోసం ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించుకొని వాటికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రశాం తంగా ఎన్నికలు జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఎన్నికల కమి షన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించా లని, వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఈఓ పాణిని, తహసీల్దార్లు విజ యభాస్కర్, రవీందర్, ట్రైనింగ్ నోడల్ అధికారి జయదేవ్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోండి

కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఎండలు ఎక్కువగా ఉన్నందున బయటకు వెళ్ళినప్పుడు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. బుధవారం జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎండ తీవ్రత వడదెబ్బకు గురికాకుండా ఉండడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన పోస్టర్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండలో తిరిగినప్పుడు నీరు, ద్రావణాలు తప్పని సరిగ్గా ఎక్కువగా తీసుకోవాలని, ఉప్పు కలిపిన మజ్జిగ,ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణంగాని, ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణంగాని తప్పని సరిగ్గా తీసుకోవాలని తెలిపారు. ఉపాధిహామీ కూలి పనులకు వెళ్ళేవారు వారి వెంట కావల్సినంత నీటిని తీసుకువెళ్ళాలని,వడదెబ్బకు గురి అయితే 108కు ఫోన్ చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, పిఓఎంసిహెచ్ శ్రీదేవి, పిఓ సిహెచ్ఐ డాక్టర్ ప్రమోద్ కుమార్, డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

## వచ్చేవారం సుప్రీం విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ పిటిషన్ దేశం దృష్టిని ఆకర్షించింది. ఇదిలా ఉండగా, వివిపాట్ స్లిప్స్ అన్నింటినీ లెక్కించే విష యంపై కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేయడం ''ఒక అతిముఖ్యమైన మొదటి చర్య'' అని కాంగ్రె స్‌పార్టీ ప్రశంసించింది. ఐతే ఈనెల 19న పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యే లోపుగానే ఈ విష యంపై ఒక నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కు ఒక విజ్ఞప్తి చేసింది. వివిపాట్‌లన్నింటినీ లెక్కించే విషయంపై నోటీసులు ఇవ్వడంపై కాంగ్రె స్‌పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఎక్స్ వేది కగా స్పందించారు. తాను కోరుకున్న పార్టీకి కోరు కున్న నాయకుడికి తన ఓటు సరిగ్గా పడిందా? లేదా? అనే విషయానిన ధృవీకరించుకోవడానికి వివిపాట్‌లను ఉపయోగిస్తారు. వివిపాట్ ద్వారా వచ్చే రశీదు వల్ల ఓటర్లకు స్పష్టత వస్తుంది. వేసిన ఓటు ఏ అభ్యర్థికి పడిందీ అనే విషయం ఆ రశీ దులో నిక్షిప్తం అవుతుంది. ఈ రశీదును ఒక సీల్డ్ కవరులో భద్రపరుస్తారు. వివాదం తలెత్తినప్పుడు సందేహ నివృత్తి కోసం ఈ సీల్డు కవరును అధికా రులు తెరిచి చూస్తారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్న తరుణంలో ఈ వివిపాట్‌లకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. నూటికి నూరుశాతం వివిపాట్‌లు అందుబాటులోకి వచ్చినప్పుడు ఓటర్లకు విశ్వాసం పెరుగుతుందని జైరామ్ రమేశ్ ఎక్స్ వేదికపై వ్యాఖ్యానించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com